1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | జనవరి 05. 2025 | www.navatelangana.com

అంబేద్కర్ ఆశయాలను అందరు కొనసాగించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు



నవతెలంగాణ- మిడ్జిల్

రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కుల,మత బేధాలు లేకుండా అందరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందపరచారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, ఏ రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు టైగర్‌జంగయ్య మాదిగ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, అన్నారు. శనివారం మండలంలోని రాణి పేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహఆవిష్కరణ కొరకు భూమిపూజ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. కులమతాలకతీతంగా విగ్రహం ఏర్పాటుకు అందరూ కలిసి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్,,కాంగ్రెస్ నాయకులు బరిగాల వెంకటయ్య , ఎండి గౌస్, గడ్డల విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగళ్ళ సురేష్ మాదిగ, మాజీ సర్పంచ్ నిరంజన్, శ్రీధర్, ఎమ్మార్పీఎస్ నాయకులు,మామిళ్ళ వెంకటయ్య, వాడియాల ఆంజనేయులు, పవన్, అంజయ్య, రాంచంద్రయి, ఈశీరయ్య,శంకరయ్య, మాసయ్య,వెంకటయ్య,జగన్, శ్రీను ఉన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో యూటీఎఫ్ నూతన క్యాలెండర్,డైరీని మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ఆవరణలో శనివారం మండల విద్యాశాఖ అధికారి రాజు నాయక్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఉపాధ్యాయులు పాఠశాలల్లో సమస్యలు లేకుండా చూసుకొని విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంలు వెంకటేశం, సురేందర్ రెడ్డి,టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్ వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ సాయన్న,గౌరమ్మ,కార్యదర్శులు దస్తయ్య లాలయ్య,తిరుపతమ్మ, మహాలక్ష్మి, వరలక్ష్మి,మంజుల, పల్లవి,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



హన్వాడ : యూటీఫ్ క్యాలండర్ ను శనివారం ఉపాధ్యాయులు విడుదల చేశారు. గోపాల్నాయక్ ఏంఎన్ఓ వెంకట్రా ములు స్కూల్ కాంప్లెక్స్ జిహెచ్ ఎం సమ్మద్ అబేధాబేగం, కిష్టయ్య నాయక్, సలహా దారులు సంపత కుమార్ బాలేశ్వరి బాయ్ స్వప్న నర్సిములు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలక వర్గ సమావేశం

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యుల మహా సభను శనివారం నిర్వహించారు.నూతనంగా ఏర్పడిన మహమ్మదాబాద్ మండలానికి కొత్త సంఘం ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో డీసీవో శంకరాచారి,డీసీఏవో టైటస్ పాల్ ,మానిటరింగ్ ఆఫీసర్ వీరభద్రయ్య, మమత మాజీ చైర్మన్ కమతంశ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్లు జంగళ్ళ వెంకట్,దశరథ్ గౌడ్,అశోక్‌గౌడ్,రాంరెడ్డి,చంద్రయ్య, బాలస్వామి, నర్సమ్మ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ సమస్యల పరిష్కరం కోసమే టీపీయూఎస్ '

నవతెలంగాణ - మిడ్జిల్

ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం టీపీయూఎస్ పోరాటం చేస్తుందని ప్రభుత్వ పాఠశాల బలోపేతమే లక్ష్యంగా ఉపాధ్యాయులందరూ పనిచేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్గం సునీల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఆవరణలో టీపీయూఎస్2025 క్యాలెండరును మండల విద్యాధికారి సుధాకర్, జిహెచ్ఎం సరస్వతి, వెంకటయ్య ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత పేద విద్యార్థులకు అందిస్తున్నామని అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. పేద విద్యార్థులలోని నైపుణ్యతను వెలికి తీసి వారికి అర్థమయ్యే రీతిలో విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం బాబు నాయుడు మండల అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి కెశివప్రసాద్, కార్యవర్గ సభ్యులు రాజశేఖర్,రాజేష్ కృష్ణమోహన్, మంజుల, ప్రియాంక,మిడ్జిల్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఆన్‌లైన్ల్ విధానం

నవతెలంగాణ- నవాబ్ పేట



ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని మండల పరిధిలోని దయా పంతులపల్లి హజిలాపూర్ కొండాపూర్, రుద్రారం ,యన్మంగండ్ల గ్రామాలలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల స్థలాలను శనివారం ఎంపీడీవో జయరాం నాయక్, ఏపీఓ జ్యోతి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి ఆన్‌లైన్ల నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆన్లైన్ విధానంతో సరైన లబ్ధి దారులకు న్యాయం చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు రెండో సారి సూపర్ చెకప్ పరిశీలించడం జరుగుతుందన్నారు.కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ లబ్ధి దారులకు పించన్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సుష్మ, సాయికృష్ణ,చంద్రశేఖర్, కృష్ణయ్య, నాయకులు నీల్య నాయక్ ,సత్యం గౌడ్ ,జమీర్ తదితరులు ఉన్నారు.

పాఠశాలకు టీవీ, విద్యార్థులకు వస్తువులు బహుకరణ

నవతెలంగాణ- హన్వాడ



మండలంలో నీ మునిమోక్షం ప్రాథమిక పాఠశాల లో స్ఫూర్తి మిత్ర బృం దం వారు పాఠశాల కు అవసరమైనా టీవీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు ప్లేట్లు వాటర్ బాటిల్ పెన్నులు ప్యాడ్ లు శనివారం అంద చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లా డుతూ విద్యార్థులకు స్ఫూర్తి బృందం వారు అందించడం అభినంద నీయ మన్నారు. కార్యక్రమం లో నోడల్ అధికారి వెంకట్రాములు జి ఎచ్ఎం సమ్మద్, అబేధాబేగం, సంపత్ కుమార్ యూటిఫ్ మండలఅధ్యక్షులు కిష్ట్యానాయక్ ,మాజీ సర్పంచ్ రాములమ్మ రాంరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరణ

నవతెలంగాణ జడ్చర్ల



నవతెలంగాణ 2025 నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హైదరాబాద్ లోని తమ నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నవతెలంగాణ విలేకరులు నియమ నిబంధనలతో పని చేస్తూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వార్తలను రాస్తు న్నారన్నారు. భవిష్యత్తులో నవతెలంగాణ దినపత్రిక అంచలంచెలుగా ఎదగాలని ఉన్నత స్థాయిలో నిలబడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునని అన్నారు.

దుక్కిస్తున్న దుందుభి

- ఇసుక అక్రమాలకు రాజమార్గం
- రాత్రి పగులు తేడా లేకుండా ఇసుక చేరవేత
- మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులే బాధ్యులు
- చోద్యం చూస్తున్న పోలీసులు, మైనింగ్, రెవెన్యూ అధికారులు
- అక్రమాలపై మైనింగ్ చర్యలు తీసుకుంటే మేము రక్షణగా ఉంటాం : ఎస్పీ నాగర్‌కర్నూల్

ఇసుక అక్రమాలకు పోలీసులు,రెవెన్యూ మైనింగ్ అధికారులే అండదండలు ఇస్తున్నారు. రాత్రి పగులు తేడా లేకుండా ఇసుకను తరలించి డంపు చేసి అమ్ముకుంటున్నారు. అధికారులకు తెలిసినా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు.ఇసుక అక్రమాలకు మాజీ ప్రజాప్రతినిధుల పాత్ర ఉందన్న విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా నాగర్‌కర్నూల్ ,మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో ఉన్న దుందుబీ నది నుంచి ఇసుకను తరలిస్తున్నా.. అధికారులు పట్టించుకోకపోవడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమాలను అరికట్టి సాగు భూములను కాపాడాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇసుక అక్రమాలు జరుగుతున్నాయని స్వచ్ఛంద సంస్థలు రైతులు వివిధ ప్రజా సంఘాల వారు కోరుతున్నా. నియంత్రణకు ప్రభుత్వం ఉపక్ర మించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక విధానం తెచ్చి అక్రమాలు ఆపాలని గతంలో అనేకసార్లు గ్రామాల ప్రజలు కోరినా...అధికారులు స్పందించడం లేదు. దేవరకద్ర, కోయిల్‌సాగర్, అలంపూర్ ,గద్వాల,నాగర్‌కర్నూల్ నుంచి ప్రతి రోజు వందల ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కృష్ణానదికి ఉపనది అయిన దుందభీ నదిలో విస్తారమైన ఇసుక మేటలు ఉన్నాయి. ఒక్కో దగ్గర 25 పీట్ల దాక ఇసుక నిల్వలు ఉన్నాయి. నది నుంచి రామగిరి,నడిగడ్డ,మామిళ్లపల్లి, పోతారెడ్డిపల్లి, ఉల్పర, సదగోడు, డిండిచింతపల్లి ప్రాంతాల నుంచి ప్రతిరోజు ఇసుక తరలిపోతున్నది. పట్టపగలు ఇసుకను తరలించినా.. చూసే నాధుడే లేడు. ఇసుక అక్రమణ దారులతో పోలీసులు,రెవెన్యూ వారితో ఉన్న సంబందాల వల్ల అక్రమాలు వెలికి రావడం లేదు.మిడ్జిల్ మండలంతో పాటు జడ్చర్ల బాలనగర్‌లోనూ... ఇసుక తలరి పోతున్నది. తెలకపల్లి మండలం రామగిరి,నడిగడ్డ, పోతరెడ్డిపల్లి, ఉల్పర పరిధిలో నిత్యం జరిగే ఇసుక దందాను అరికట్టే నాదుడే లేడు.వీరితో అక్రమణ దారులతో పోలీసులకు ఉన్న సంబందాల వల్లనే ఈ ఇసుక తరలిపోతోందనే విమర్శలు వస్తున్నాయి. తెలకపల్లి ప్రదాన కేంద్రంగా తరలిపోయే ఇసుక విషయంలో ఎవరైనా ప్రశ్నిస్తే...దాడులకు సైతం పాల్పడుతున్నారు.పోలీసులకు ఎవరైనా పిర్యాదు చేస్తే ముందుగానే ఫిర్యాదు దారు పేరును అక్రమ దారులకు చెప్పడం వల్ల పిర్యాదు దారులపై దాడులు చేస్తున్నారు. వీరు అక్రమాలను అపడం ఏమోగాని ఆపాలని పిర్యాదు చేసిన వారిపై దాడులు చేయడం సరికాదని పలువురు విమర్శలు వ్యక్తమౌతున్నాయి. రామగిరి,నడిగడ్డ, ఉప్పునుంతల పరిధి నుంచి ప్రతిరోజు 100 ట్రాక్టర్లకు పైగానే తరలిపోతున్నది. వీటిపై ఇటు మైనింగ్, పోలీసులు, రెవెన్యూ కనీసం చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

అక్రమార్కులపై కొరడా తప్పదు.

ఇసుక అక్రమ తరలింపు మా దృష్టిలో లేదు. ముఖ్యంగా మైనింగ్ వారు ఇసుక తరలింపు నియంత్రణ చర్యలు తీసుకుంటాం. అదేవిధంగా లా అండ్ ఆర్డర్ సమస్య ఉంటే మేము అదుపులో ఉండేలా చూస్తాం. ఇసుక పాలసీపై ప్రభుత్వం త్వరలోనే ఒక విధానం తీసుక రానున్నది. అదే వస్తే... అక్రమార్కులపై కొరడా తప్పదు.

ఎస్పీ ,నాగర్‌కర్నూల్

జనవరి ఒకటి నుంచి నెలరోజుల పాటు భద్రత వారోత్సవాలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జనవరి ఒకటో నుండి నెలరోజుల పాటు రోడ్డు భద్రత మాసోత్సవాన్నీ విజయవంతం చేసేందుకు మహబూబ్ నగర్ జిల్లాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి రాష్ట్ర రవాణా,బీసీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలిపారు. శనివారం రోడ్డు భద్రత మాసోత్సవ నిర్వహణపై శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ,ఎస్పీలు, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవం పై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం చేపడుతున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మంత్రికి వివరిస్తూ.... రోడ్డు భద్రత మాసోత్సవానికి సంబంధించి జిల్లా లో రవాణా శాఖ, అర్‌టీసీ, విద్యా శాఖలు,పోలీస్ శాఖల ద్వారా సమన్వయంతో వివిధ కార్యక్రమాలు చేపడు తున్నట్లు తెలిపారు. జిల్లాలో వాహనదారులు, ప్రజలు, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండ జిల్లా మంత్రి తో పాటు, ఇతర ప్రజాప్రతినిధులు అందరినీ సమన్వయం చేసుకొని జిల్లా, మండల స్థాయిలలో పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీలను నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో పంచవటి ఉన్నత పాఠశాల,జడ్చర్లలో స్వామి నారాయణ గురుకుల ఉన్నత పాఠశాలలో రోడ్డుభద్రతకు సంబంధించి అవేర్నెస్ పార్కును ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లాలో జాతీయ రహదారులు,రాష్ట్ర రహదారులపై బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల ద్వారా అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

జిల్లాలో ఈ నెల 7,8,9 తేదీల్లో జడ్చర్ల పోలేపల్లి సెజ్ ఎస్.కె.బి. యంఇంటర్నేషనల్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి విద్యావైజ్ఞానిక ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ సందర్భంగా రవాణా,నేషనల్ హైవే,అర్.టి.సి తదితర శాఖల ద్వారా అవగాహన కలిగించేలా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.అంతకుముందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు భద్రత మహోత్సవం పై మాట్లాడుతూ గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు జరిగేవని, కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని వారోత్సవాలకు బదులుగా మాసోత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత మహోత్సవం లో అన్ని శాఖలను భాగస్వామ్యం చేయాలని, జిల్లా స్థాయి మొదలుకొని గ్రామస్థాయి వరకు అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, మహిళా ప్రయాణికులు ఎక్కువగా ప్రయాణించే ప్రాంతాలలో బస్సుల సంఖ్యను పెంచడంపై రవాణా శాఖ అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ పై సైతం అవగాహన కల్పించాలని అన్నారు.రాష్ట్ర రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ రహదారి భద్రత మహోత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలపై కలెక్టర్లు,జిల్లా ఎస్పీలకు తెలియజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ రొడ్డు భద్రత మాసో త్సవం పై రూపొందించిన పోస్టర్,స్టికర్ లను ఆవిష్కరించారు . జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ కిషన్, అర్.టి.సి.అర్.ఎం.సంతోష్ కుమార్ ఈ ఈ దేశ్యా నాయక్,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఘు,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

భవానీ మాత అవతారంలో పర్వతాపూర్ మైసమ్మ తల్లి

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ జాతర మహోత్సవాల సందర్భంగా ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు అమ్మవారిని భవానీ మాత అవతారంలో భక్తులకు దర్శనమి చ్చారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. కార్యక్ర మంలో పూజారులు భార్గవ్ శర్మ శ్రీకాంత్ శర్మ మాజీ చైర్మన్ కృష్ణయ్య నారా యణ రెడ్డి నరెందర్ మైనోద్దీన్ గోపాల్ యాదవ్ నర్సింహులు మాదవులు బక్క బాలయ్య మల్లేష్ శ్రీనివాస్ చారి గణేష్ చారి రాజు మల్లేష్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యానగర్ కాలనీలో మురుగు నీటి సమస్య లేకుండా చేస్తా : కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ- జడ్చర్ల



విద్యానగర్ లో మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టి కాలనీ వాసులకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తా అని 24 వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి అన్నారు జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు విద్యానగర్ కాలనీలో డ్రైనేజీ మురుగునీరు రోడ్లపైకి, ఇండ్ల మధ్యన పేరుకు పోతుందని కాలనీవాసులు సమస్యను కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కోట్ల ప్రశాంత్ రెడ్డి మురుగునీరు రోడ్లపై, ఇండ్ల మధ్య నిల్వకుండా జెసిబి సాయంతో తాత్కాలిక డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేసి పరిష్కారం చూపారు. త్వరలోనే మున్సిపాలిటీ లో చర్చించి డ్రైనేజీ కాల్వ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపిస్తానని తెలిపారు. కౌన్సిలర్ వెంట లింగం, బుద్ధ, షఫీక్, మున్సిపల్ సిబ్బంది బసిత్ సుధీర్ ,రాము ఉన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొబైల్ కెమెరాలు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొబైల్ కెమెరాలు వాష్ రూమ్ లో పెట్టిన వారిపై కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన సమావేశం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చాలా విద్యాసంస్థల్లో అమ్మాయిలకు రక్షణ కరువైందని ఈ మధ్యకాలంలోనే ఇలాంటి దుర్ఘటనలు అనేకంగా జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బ్యాక్ లాక్ పరీక్షలు రాయడానికి వచ్చినటువంటి విద్యార్థినిల వాష్రుమ్లలో సిద్ధార్థ ని విద్యార్థి మొబైల్ కెమెరా పెట్టినట్లు వారు ఆరోపించారు నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు కళాశాల ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని సరైన పర్యవేక్షణ లేకుండా విద్యార్థి సంఘాలను కనీసం కళాశాలలోకి అలో చేయకుండా ప్రిన్సిపల్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని భరత్ ఆరోపించారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్,నందు, ఈశ్వర్, నాయకులు మొగిలి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులందజేత



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కులను పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి చేవారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 55 మంది లబ్ధిదారులకు,55 లక్షల 6 వేల 380 రూపాయలు విలువగల కళ్యాణ లక్ష్మి పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు....అనంతరం పి ఆర్ టి యు టి ఎస్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, మాజీ డీసీసీబీ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేఎం నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి,ముకుందం,మాజీ ఎంపీటీసీ గూళ్ల చెన్నయ్య మాజీ ఎంపీటీసీ వెంకట్ రాములు,నాయకులు గిరిధర్ రెడ్డి, అనంతయ్య గుప్తా,ఈసా,మోహన్ నాయక్,విష్ణువర్ధన్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . శనివారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని 13 వ వార్డు లో 30 లక్షల రూపాయల తో నిర్మించిన సిసి రోడ్ ను, 10 లక్షల రూపాయల తో నిర్మించిన మహిళా కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల విలువైన కాలాన్ని అన్నివిధాలా నష్టపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ అభివృద్ధి యే లక్ష్యంగా పనిచేస్తున్నాం అని ఒక్క సంవత్సరం లోనే 120 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఖర్చు చేశామన్నారు. ఈ ఒక్క రోజే సుమారు రెండు కోట్లు రూపాయల అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని, అందులో కొన్ని ప్రారంభించుకోవడం, మరికొన్ని శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. అంతకుముందు పోచమ్మ కాలనీ లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ లక్ష్మి దేవి యాదగిరి గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వెన్నారపు లింగం యాదవ్ , మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఉన్నారు.

IN THE COURT OF HON'BLE X ADDL.CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.P.No. 1176 OF 2018

Between:
Md Kashif ...Petitioner
AND
A. Anjaneyulu and others ...Respondents

To:
1. Sri A. Anjaneyulu S/o A. Karenna, Aged about: 51 year, Occ: Driver, R/o. H.No. 5-91, Jadcherla (Post), Mahaboobnagar district-509301.
2. M/s Sony Infra Rep. by its Proprietor, K. Sathish Kumar reddy, Plot No. 47, IDA Balangar, Hyderabad.

NOTICE

Please take notice that the Petitioner filed above case against Respondents and claiming compensation of Rs. 5,00,000/-. The above case stands posted to **27-01-2025** for your appearance. So, you are hereby directed to appear in the above case on 27-01-2025 at about 10.30 a.m. either in person or through an Advocate, failing which you will be set ex-parte.

(BY ORDER OF THE COURT)

P.Ramesh
Advocate
H.No.3-4-244/1, Flat No.302, III Floor, Hima Sai Kailash Apts., Adj.lane to Venkataramana Theatre, Kacheguda Station Road, Kachiguda, Hyderabad-27, T.S.

గౌరవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి :: జడ్చర్ల, మహబూబ్‌నగర్
I.A. NO: **399 ఆఫ్ 2024**
IN
O.S.NO : **280 ఆఫ్ 2024**

Between :-
1. మహమ్మద్ జహార్ ఉద్దీన్, తండ్రి : జనులాఉద్దీన్, వయస్సు : 56 సం။లు, వృత్తి : వ్యాపారం, నివాసం:-ఇ.నెం. 6-140, జవహర్‌నగర్, రైల్వేస్టేషన్, బాదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా-509301.
2. అస్మతున్నీసా, భర్త : ఎండి.ఫయాజ్ ఉద్దీన్, వయస్సు : 54 సం။లు, వృత్తి : గృహిణి, నివాసం:-ఇ.నెం. 1-411, వేంకటపతి కాలనీ, సూపర్ ఫంక్షన్‌హాల్, బాదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా-509301.
...... వాదులు

మరియు

1. ది సబ్-రిజిస్ట్రార్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్, జడ్చర్ల, వ్యవసాయ మార్కెట్, గంజ్, బాదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా.
2. ది తహసీల్దార్, జడ్చర్ల తహశీల్, సిగ్నల్ గడ్డ, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా
3. ఎవరైనను .... ప్రతివాదులు

పై వాదులు అయిన గౌరవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి :: జడ్చర్ల, మహబూబ్‌నగర్, డిక్లరేషన్ కోసం దావా ఓ.ఎస్ నెం. 280 ఆఫ్ 2024., మరణించిన శ్రీమతి సయీదా అన్వారీ బేగం యొక్క చట్టపరమైన వారసులని ప్రకటించడానికి మరియు జడ్చర్ల గ్రామం మరియు మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద ఉన్న సర్వే నెం. 287, 276లో 135 చదరపు గజాలతో కూడిన ప్లాట్ నెం.43 శ్రీమతి సయీదా అన్వారీ బేగం యొక్క స్థిరమైన ఆస్తిపై నిర్మించబడిన ఇల్లు నెం. 25.5.78/7/2తో కూడిన మునిసిపల్ హౌస్ మొత్తం రిజిస్టర్డ్ సేల్ డీడ్ బేరింగ్ నెం. 5130/2008, తేదీ 19.08.2008 జడ్చర్ల మున్సిపాలిటీ, జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా., ఈ క్రింది విధంగా నిర్దిష్ట సరిహద్దులతో కలదు.
తూర్పు : ప్లాట్ నెం.42
పశ్చిమం : 30' అడుగుల వెడల్పు రోడ్డు
ఉత్తరం : 30' అడుగుల వెడల్పు రోడ్డు
దక్షిణం : ప్లాట్ నెం.44 మరియు ప్లాట్ నెం.41/1

మరణించిన సయ్యదా అన్వారీ బేగం తరఫున ఎవరైనా క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాల కోసం ఆందోళన చెందితే, చట్టబద్ధమైన వారసులు తాము మాత్రమేనని మహమ్మద్ జహార్ ఉద్దీన్ అస్మతున్నీసా ప్రకటించడం కోసం పై దావా వేసినట్లు దయచేసి గమనించండి.

పైన పేర్కొన్న కోర్టులో ఉదయం 10.30 గంటలకు హాజరు కావడానికి తేదీ 06-01-2025 కి పోస్ట్ చేయబడింది. ఎవరైనా ఈ దావాను సమర్థించాలనుకుంటే వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా కోర్టుకు హాజరు కావాలి. పేర్కొన్న ముందు రోజున మీ ప్రదర్శన డిఫాల్ట్‌గా దావా వినబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

(కోర్టు I.A. NO: **399 ఆఫ్ 2024** ఆదేశాల ప్రకారం ఈ పేపర్ ప్రకటన ప్రచురణ)

సం/-
ఎ. రామచంద్ర చైతన్య శర్మ,
న్యాయవాది, హౌస్.నెం. 8-66/2,
కావేరమ్మపేట గ్రామం, జడ్చర్ల మండలం
మహబూబ్‌నగర్ జిల్లా
సెల్ : 9440203376

మహిళలు ఆర్థికంగా ఎదిగాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో శనివారం మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి నంది మల్ల గ్రామానికి చెందిన సత్యమ్మ చేపల వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, నందిమల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నమారు ఎత్తిపోతల పథకం గేటు మరమ్మతులు చేపట్టాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ- వీపనగండ్ల

చిన్నమారు ఎత్తిపోతల పథకం ఫేస్ టు పంప్ హౌస్ దగ్గర గేటు వాల్ లీకేజ్ మరమ్మత్తు పనులను చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం వెంకటేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చిన్నంబావి మండలంలోని చిన్నమారు ఎత్తిపోతల పథకం ఆయకట్టు కింద సుమారు 6000 ఎకరాల్లో మినుము, పొగాకు, మిరప ఇతర పంటలు సాగు చేయడం జరిగిందన్నారు. చివరి ఆయకట్టు గ్రామాల్లో రైతులు వేసిన పంటలకు సరిగా నీరు అందక పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు. చిన్నమారు ఎత్తిపోతల పథకం ఉండే ఫేస్ పంప్ హౌస్ దగ్గర గేట్ వాల్ లీకేజీ కావడం వల్ల నీటి సరఫరా నాలుగు రోజుల నుంచి నిలిచిపోవడం జరిగిందన్నారు.. లీకేజ్ అయిన దగ్గర వెల్డింగ్ పనులు చేయడానికి సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గేటు వాల్ దగ్గర పనులు వేగవంతంగా పూర్తి చేసి చిన్నమారు ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతులను సమీకరించి చిన్నంబాయి చౌరస్తాలో ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ప్రత్యేక లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ

- 216వ జయంతి వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్



నవతెలంగాణ వనపర్తి

అంధుల కోసం ప్రత్యేక లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ 216 జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమానికి వచ్చిన అంధులతో కలిసి కేక్ కట్ చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేశారన్నారు. అంధుల కోసం ప్రత్యేక లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని చెప్పారు. ప్రస్తుతం అందులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అందుకు మన జిల్లాలో ఉన్న ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పెరవలి గాయత్రి, బ్యాంకు ఉద్యోగి మధు ఉదాహరణ అని చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పెరవలి గాయత్రి, బ్యాంకు ఉద్యోగి మధు సహా పలువురు అంధులను సన్మానించారు. అదేవిధంగా, అంధులకు వాకింగ్ స్టిక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కొరకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ వనపర్తి రూరల్

మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యావంతులైన యువత కోసం నాలుగు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు కింద గ్రూప్ 1 2 3 4 మరియు ఆర్ఆర్‌బి, ఎస్ఎస్సీసీ, బ్యాంకింగ్, ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానించడం జరుగు తుందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి డి సుబ్రహ్మణ్యం రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైనటువంటి మైనారిటీస్, ముస్లిం ,క్రిస్టియన్, బుద్ధిష్ట్, నిరుద్యోగులు జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 207 నందు ఈనెల 17వ తారీకు లోపు సర్టిఫికెట్ కాపీలను జతపరచవలనని అయన తెలిపారు. జత చేయవలసిన పత్రాలు ఇంటర్, డిగ్రీ మెమో జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ,పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రెండు, మరిన్ని వివరాల కోసం కలెక్టర్ కార్యాలయం నందు మా ఫోన్ నెంబర్ 08545 -232500 సంప్రదించాలన్నారు.

సీఎంఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ -వనపర్తి

2023-24 రబీ, 2024-25 ఖరీఫ్ సీజన్లకు సంబంధించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సీఎంఆర్ ధాన్యం విషయంపై రైస్ మిల్లర్ల తో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 రబీ సీజన్ కు సంబంధించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని జనవరి 25 లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సివిల్ సప్లై కార్పొరేషన్ కు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని కూడా రైస్ మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోపు మిల్లర్లు ధాన్యాన్ని అప్పగించకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మిల్లర్లు నిర్లక్ష్య ధోరణి వీడి సీఎంఆర్ ధాన్యాన్ని అప్పగించి చట్టపరమైన చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇంకా చాలామంది మిల్లర్లు ఎంత చెప్పినా బ్యాంకు గ్యారంటీలు ఇవ్వడం లేదని, అదే ధోరణి కొనసాగితే ధాన్యాన్ని ఇతరులకు షిఫ్టింగ్ చేయడానికి వెనుకాడబోమని తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డిఎం రమేష్, రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే సాయిబాబా ఆలయంలో వెండి కిరీటం చోరీ





నవతెలంగాణ పెబ్బేరు

పట్టపగలే సాయిబాబా ఆలయంలో వెండి కిరీటం చోరీ జరిగింది. పెబ్బేరు మండల పరిధిలోని వైశాఖపూర్ గ్రామంలో ఉన్న సాయిబాబా ఆలయం లో రెండవ తేదీ గురువారం సాయంత్రం గుర్తుతెలియని దొంగలు సాయిబాబా వెండి కిరీటాన్ని దొంగిలించికెళ్లారు. గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆలయంలో చోరీ జరగడంతో గ్రామస్తులు భక్తులు ఆందోళన చెందుతున్నారు. దాతల సహకారంతో కిలో 200 గ్రాముల వెండి కిరీటం విలువ దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని గ్రామస్తులు చెప్పారు. ప్రతి గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ యధావిధిగా గురువారం ఉదయం పూజారి ఆలయంలో భక్తుల సమక్షంలో పూజలు నిర్వహించారు. పదిన్నర గంటల సమయంలో ఆలయానికి తాళం వేసి వెళ్లిపోయారు. తిరిగి సాయంత్రం ఐదు గంటల సమయంలో పూజారి ఆలయానికి చేరుకొని చూడగా గుడి తలుపులు తెరుచుకొని ఉండటం, వెండి కిరీటం కనిపించకపోవడంతో గ్రామస్తులకు సమాచారం అందించారు. వారంతా అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారమిచ్చారు. వారు ఆలయాన్ని పరిశీలించారు. వెండి కిరీటం చోరీ జరిగిన సంఘటనపై గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే దొంగల ఆచూకీ కనుక్కొని దొంగిలించిన వెండి కిరీటాన్ని స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సంక్రాంతి సంబరాలు- అభ్యుదయ ఆదర్శ రైతు పురస్కారం

నవ తెలంగాణ- పెబ్బేరు

విజ్ఞాన్ విశ్వవిద్యాలయం రైతు నేస్తం అధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా అభ్యుదయ ఆదర్శ రైతు పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయులు, పద్మశ్రీ వై. వెంకటేశ్వరరావు, విజ్ఞాన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ లావు రత్తయ్య చేతుల మీదుగా విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ నందు శనివారం పెబ్బేర్ గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ప్రవీణ్ కుమార్ రెడ్డి కి అందజేశారు.

కాంగ్రెస్ రైతు భరోసా హామీని అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ - మదనాపురం

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను కొనసాగించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.శనివారం నాడు కొత్తకోట మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జాన్ వెస్లి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ ధరణిని భూభారతిగా పేరు మార్పు చేసిందన్నారు.గవర్నర్ ఆమోదించిన తర్వాత గెజిట్ ప్రకటించాల్సి ఉందన్నారు.సాగుదారుల హక్కులు నమోదు చేస్తామని సీఎం ప్రకటించిన భూభారతి చట్టంలోని 23 సెక్షన్లో ఎక్కడ పేర్కొనలేదని ఆయన గుర్తు చేశారు.రాష్ట్రంలో 16 లక్ష మంది కౌలు సాగుదారులు, ఆరు లక్షల మంది పట్టాదారులు లేకుండా పంటలు వర్తిస్తున్నాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గత వానకాలం యాసంగి పంటలకు ఎకరాకు 7500 ఇస్తామన్న వాగ్దానాన్ని పక్కనపెట్టి రైతులు మళ్లీ అప్లై చేసుకోవాలని చెప్పడం మరీ ఎగవేతకు దారి లాంటిదని విమర్శించారు. నల్ల చట్టాలను రద్దు చేయాలని 2022 లో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా కనీస గిట్టుబాటు ధర కల్పించేందుకు చట్టం చేస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 25 ,26 ,27, 28 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, మహాసభలలో ప్రజా సమస్యలపైన చర్చిస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్,జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, కార్యదర్శి వర్గ సభ్యులు జీఎస్ గోపి, బాల్ రెడ్డి, మండ్లరాజు, బొబ్బిలి నిక్సన్ ,వెంకటరాములు, ఎస్ రాజు,పరమేశ్వర చారి, మేకల ఆంజనేయులు, బాల్య నాయక్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలో అధికమిస్తే జరిమానాలు విధించాలి: కలెక్టర్



నవతెలంగాణ వనపర్తి

రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు విధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం రాష్ట్ర రోడ్లు రవాణా శాఖ మంత్రి తో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ట్రాఫిక్ నిబంధనల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రోజుకో కార్యక్రమం చొప్పున షెడ్యూల్ రూపొందించాలని రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలకు బ్లాక్ స్పాట్ గా గుర్తించిన 49 ప్రదేశాల్లో సైన్ బోర్డులు పెట్టడం, స్పీడ్ బ్రేకర్ అమర్చడం తదితర చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. పట్టణంలో రోడ్డు మధ్యలో ప్రమాదకర టర్నింగ్ పాయింట్ లను తొలగించాలని ఆదేశించారు. పోలీస్, రవాణా శాఖ అధికారులు సిబ్బందిని పెంచి నిబంధనలు పాటించని (హెల్మెట్ ధరించకపోవడం, పరిమితికి మించి ప్రయాణించడం, అడ్డదిడ్డంగా వాహనాలు నడపటం, పార్కింగ్ లేని చోట పార్కింగ్ చేయడం) వారిపై జరిమానాలు విధించాలని పోలీస్, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. కలక్టరేట్, ఎస్పీ కార్యాలయం వచ్చే వారు హెల్మెట్ లేకుండా వస్తే జరిమానాలు విధించాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అది కార్యరూపంలో ఉండాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్టీవో మానస, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, రోడ్లు భవనాల డి. ఈ సితారామ స్వామి, అధికారులు పాల్గొన్నారు.

మార్కెట్ డైరెక్టర్‌కు ఎమ్మెల్యే పరామర్శా

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు పట్టణానికి చెందిన మార్కెట్ డైరెక్టర్ ఇటుకూరి బుచ్చయ్య శెట్టి నీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం రాత్రి పరామర్శించారు. ఇటీవలే ప్రమాదవశాత్తూ గుర్రై కాలుకు ప్యాక్చర్ కావడంతో ఆయన స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యే మేఘారెడ్డి పరామర్శించి ఆరోగ్యం బాగుపడే వరకు విశ్రాంతి తీసుకోవాలి అన్నారు. ఎమ్మెల్యే తో పాటు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, రామచంద్రారెడ్డి, రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

లక్ష్మీ దేవమ్మను కావలి గోవింద్ పరమర్శా

నవ తెలంగాణ- పెబ్బేరు

అనారోగ్యంతో బాధపడుతున్న పెబ్బేరు మండలం వై శాఖపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీ దేవమ్మను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కావలి గోవింద్ శనివారం ఉదయం హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో పరామర్శించారు. మీ కుటుంబానికి కాంగ్రెస్ వనపర్తి ఎమ్మెల్యే తూడు మెఘాండ్డి చొరవతో మీ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల సహాయం చేస్తామని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధిద్దాం



నవతెలంగాణ వనపర్తి రూరల్

సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధిద్దామని శనివారం నాడు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం , ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో , సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు కేంద్ర కమిటీ పిలుపుమేరకు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని గద్వాల సాయి లీల తెలిపారు. ఇందులో భాగంగా శనివారం సెమినార్ ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మహిళలు ఈరోజు హక్కులు పొందుతున్నారంటే దాని వెనుక ఎంతోమంది మహానుభావుల కృషి ఉందని ఆమె అన్నారు. అవకాశాలు అనేటివి అడుక్కుంటే వచ్చేవి కాదని, పోరాటాల ఫలితంగా వచ్చాయని ఆమె తెలిపారు. ఒకప్పుడు ఆడవారికి చదువు ఉండేది కాదని అటువంటి సమయాల్లో మహిళా పాఠశాలలను పెట్టి అక్షరాలను అందించిన ఆది గురువు సావిత్రిబాయి పూలే నని ఆమె గుర్తుకు చేశారు. ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి ఆమె అని సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేశారని ఆమె తెలిపారు. సమాజంలో జరుగుతున్న రిగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేశారని, సకల రంగాల్లో బహుజనులను కట్టడి చేసి, సామాజిక సంప్రదాయ నిర్బంధాలను బద్దలు కొట్టి బడుగుల అభ్యున్నతికై స్త్రీ విద్యకై తన జీవితాన్ని ధారపోసిన మహనీయురాలని అని అన్నారు. ఈ సందర్భంగా వారు కుల మత భేదాలకు అతీతంగా అందరు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కోశాధికారి కవిత, ఉమా, రేణుక, రాణి ,పావని ఎస్సీ,ఎస్టీవిజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, ప్రజలు నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు, రమీజా బేగం, సుశీల, శోభ, పార్వతి ఇందిరా కాలనీ ఐద్వా కమిటీ కార్యదర్శి సుమలత లాలమ్మ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల పరిధి పామిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంగన్‌వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాల చిన్నారులకు, దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ సీనియర్ న్యాయవాది దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా, అక్షరాభ్యాసం చేయించారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి తరపున చాక్లెట్లు నోటు పుస్తకాలు ఎగ్జామ్స్ పాడ్స్ పలకలు, కంపాస్ బాక్స్ ,స్టేషనరీ అందించడం జరిగింది .అంగన్ వాడి చిన్నారులకు చాక్లెట్లు పలకలు అందజేసి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా దేశాయి ప్రకాశ్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నప్పటినుంచి ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉన్నప్పుడే లక్ష్యాన్ని చేరుకుంటారని, విద్యతో ప్రపంచాన్ని జయించవచ్చు అని చదువుతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు చిన్నప్పటి నుంచి కష్టపడి విద్యనభ్యసిసై ఉన్నత శిఖరాలు చేరుకుంటారని మీరు కన్న కలలు సాకారం అవుతాయని అన్నారు .దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని సేవలో ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పామ్ రెడ్డి పల్లి నాయకులు మార్క్ వెంకటన్న వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు రాకేష్ మానస లావణ్య అంగన్‌వాడీ టీచర్ జగదాంబ చెన్నమ్మ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిభ పాటవా పరీక్షకు విశేష స్పందన



నవతెలంగాణ- వనపర్తి రూరల్

సాంఘిక శాస్త్ర ఫోరం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సాంఘిక శాస్త్రం ప్రతిభాపాటవ పరీక్షను శనివారం నాడు స్పోర్ట్స్ భవనం ఆవరణంలో నిర్వహించారు. ఈ పరీక్షకు జిల్లా నలుమూలల నుండి జిల్లా పరిషత్ మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల, కేజీబీవీ పాఠశాలల నుండి ఆంగ్ల మధ్యమంలో 102 మంది విద్యార్థులు, తెలుగు మాధ్యమంలో 138 మంది విద్యార్థులు మొత్తం 240 మంది విద్యార్థినిలు విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ భగవంతు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వీరయ్య, గోపాల్పేట్ ,వనపర్తి, పానగల్ మండలాల ఎంఈఓ లు శ్రీనివాస్ గౌడ్, మద్దిలేటి బి శ్రీనివాసులు జిల్లా అకాడమిక్ జిల్లా ప్లానింగ్ జిల్లా కమ్యూనిటీ డెవలప్మెంట్ కోఆర్డినేటర్స్ జి హెచ్ ఎం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించి బహుమతులను ప్రధాన సేవలు చేశారు. మొదటి బహుమతి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన ఆంగ్లం,తెలుగు మాధ్యమ విద్యార్థులకు నగదు బహుమతితో పాటు బహూకరించారు. జిల్లా మొదటి మూడు స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థురాష్ట్ర స్థాయి ప్రతిభ పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించారని, ఆంగ్ల మధ్యమంలో ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ పానుగల్ కు చెందిన ఆర్ లక్ష్మి, జెడ్పిహెచ్ఎస్ కేతేపల్లికి చెందిన పూజ, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ కొత్తకోటకు చెందిన ఎం వైష్ణవి తృతీయ బహుమతి ఏం సిద్దు జడ్.పి. హెచ్. ఎస్ కంచిరావుపల్లి, మోడల్ స్కూల్ గురుకుల విభాగంలో ప్రథమ బహుమతి ఏ కార్తిక్ మోడల్ స్కూల్ పెబ్బేర్, ద్వితీయ బహుమతి అయినోద్దిన్ మోడల్ స్కూల్ కొత్తకోట, తృతీయ బహుమతి జోసెఫ్ సునయన అందుకున్నారు. తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల గర్ల్స్ వనపర్తి, తెలుగు మాధ్యమంలో ప్రథమ బహుమతి కే గణేష్ జెడ్పిహెచ్ఎస్ బుసిరెడ్డిపల్లి ,ద్వితీయ బహుమతి సాయి కుమార్ జడ్పీహెచ్ఎస్ సజ్జకోలు, తృతీయ బహుమతి ఎమ్ చందన జడ్పి హెచ్ఎస్ అజ్జకోలు, తెలుగు మీడియం కేజీబీవీ విభాగాలు ప్రథమ బహుమతి ఎస్ అఖిల కేజీబీవీ ఆత్మకూర్ ద్వితీయ బహుమతి కే రజిత కేజీబీవీ, వీరికి సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నగదు బహుమతు పాటు జ్ఞాపకాలను బహకరించారు. విజేత లేనటువంటి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి వారిని ప్రోత్సహించారు. రాష్ట్రస్థాయి ప్రతిభ పరీక్షల జిల్లా విద్యార్థులు విజేతలుగా నిలవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులను 2024 సంవత్సరంలో నూతనంగా నియామకమైన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అభినందించారు.

కథలప్పకు ఘనంగా సత్కారం...

నవతెలంగాణ మదనాపురం



దేవరకద్ర మార్కెట్ కమిటి ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కథలప్పను మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ అధ్వర్యంలో నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ తూము విజయ్,నాయకులు శ్రీదర్ రెడ్డి,సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని



నవతెలంగాణ- వనపర్తి

సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై కొంతైనా అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వి రజని సూచించారు. జిల్లా కేంద్రం పరిధి చిట్యాల గ్రామంలోని జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సధస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు , మహిళలకు, వరద బాధితులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని అదేవిధంగా త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం పొందుటకు నల్సా టోల్ ఫ్రీ నెంబర్. 15100 కాల్ చేసి పొందవచ్చు అన్నారు. ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టి న్యాయ సహాయం పొంద వచ్చు అన్నారు. మహిళా చట్టాలలో ముఖ్యమైనవి గృహహింస చట్టం, మానసికంగా, శారీరకంగా, మరియు ఆర్థికంగా హింసించడం అవి శృతిమించినప్పుడు కోర్టును ఆశ్రయించవచ్చన్నారు. అక్కడ ఇరు కుటుంబీకులను పిలిపించి సమన్వయం చేసే అవకాశం ఉంటుంది. అలాగే అదనపు వరకట్నం నిషేధ చట్టం గురించి వివరించారు. మైనర్ పిల్లలు వాహనాలను నడపరాదని సూచించారు. మైనర్లకు బాల్యవివాహాలు చేయరాదని వివరించారు. అదేవిధంగా పిల్లల చేత పనులు చేయించరాదని వివరించారు. చట్టాలను అతిక్రమిస్తే సమాజంలో పలు అనర్థాలు చోటుచేసుకుంటాయని మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి లీగల్ కౌన్సిల్ డేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని, పిల్లల ను పనిలోకి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గురువయ్య గౌడ్ విద్యా హక్కులు గురించి వివరించారు. అదేవిధంగా ఈ పాఠశాల నందు లీగల్ సర్వీసెస్ క్లినిక్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. కృష్ణయ్య పానల్ లాయర్, రాజేందర్ కుమార్ పారా లీగల్ వాలంటీర్, పవన్ కుమార్ టీచర్, రాకేష్ భరత్ విద్యార్థులను నియమించడం జరిగింది . చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీస్ ఫర్ చిల్డ్రన్ స్కీం 2024 గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల చిదంబరం మరణం విచారకరం

- మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ వనపర్తి

భారతదేశ అణుశక్తి విభాగానికి నాయకత్వం వహించి ఆయుధ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ అణు శాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం మరణం బాధాకరమని మాజీ పార్లమెంటు సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. రాజగోపాల చిదంబరం మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యుల కు సానుభూతిని తెలిపారు.

బ్రహోత్సవాలలో ఎమ్మెల్యే దంపతులు..

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణ సమీపంలోని మల్లాపురంలో శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం సాయంత్రం మక్తల్ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి దంపతులు హాజరైనారు.ఈ సందర్భంగా ప్రజలు సుఖశాం తులతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో.. ఆలయ కమిటీ సభ్యులు,ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, గణేష్ ,పరమేష్, రహమతుల్లా, తులసి రాజు, వెంకట నరసింహారావు, గడ్డం శ్రీనివాసులు, వెంకటేష్, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | జనవరి 05, 2025 | www.navatelangana.com

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలో పలు కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. అచ్చంపేట మున్సిపాలిటీ అభివృద్ధి సభ్యులందరూ సహకరించాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వ హయాంలో పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. కొన్ని వార్డులలో ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్ గౌరీ శంకర్, ఆకుల వెంకటేష్, బాబా, శివ సుంకరి బాలరాజ్, రాఘవులు, కో-ఆప్షన్ షమీం, సీనియర్ నాయకులు మేరే శ్రీనివాసుల, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలి

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాల కలెక్టర్లను, ఎస్పీలను, అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు రవాణా అధికారులతో రోడ్డు భద్రతా పరిరక్షణపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేలా అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లాల కలెక్టర్లని ఎస్పీలని, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్



రఘునాథ్‌తో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ కొత్త సంవత్సరం ఒకటి జనవరి 2025 నుంచి ఈనెల 31 వరకు నెల రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని మంత్రికి తెలిపారు. ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించటం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచడం పాఠశాలలు కళాశాలలో దీనిపై పిల్లలకు పలు పోటీలు నిర్వహించి, జిల్లాలో పౌరులు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేలా అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా చేర్పడతామని తెలిపారు. అలాగే ముఖ్య కూడలిలో రోడ్డు ప్రమాద నివారణపై ప్రదర్శనలు నిర్వహించి, సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాల వరకు ప్రచార యాత్రలు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా చేస్తామని మంత్రికి తెలిపారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ డెస్క్ : రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు, వాహనాలకు అంటించే అవగాహన స్టిక్కర్‌లను కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైనద ని, మానవ తప్పిదాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, రహదారులపై పోలీస్ శాఖ అధికారుల ద్వారా కనుగొన్న బ్లైండ్ స్పాట్ల వద్ద రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి చిన్న బాలు, డీఈఓ ఏ.రమేష్ కుమార్, ఆర్‌అండ్‌బీ ఈఈ, వివిధ శాఖల అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పోడు భూములకు బ్యాంకు రుణాలివ్వాలి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అశోక్



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్‌లో పోడు భూములు సాగు చేసుకుంటున్న ఆదివాసి గిరిజనులకు గత ప్రభుత్వం గిరిజనులకు ఆదివాసులకు ఇచ్చిన హక్కు పత్రాలకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొల్లాపూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో పోడు భూములు సాగు చేసుకుంటున్న ఆదివాసి గిరిజన అందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతులు చెంచు ఆదివాసులు బ్యాంకుల చుట్టూ తిరిగినా రుణాలు పొందలేక నానా ఇబ్బందులకు ఎదుర్కొం టున్నారన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం కొల్లాపూర్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎం.తిరుపతి నాయక్, నాయకులు శ్రీను నాయక్, గణేష్ నాయక్, విష్ణు, రాము, లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

'అందుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ'



నవతెలంగాణ-ఊరుకొండ

పుట్టుకత లేదా అర్ధాంతరంగా కంటి చూపును కోల్పోయిన ఎంతోమంది అంధులకు ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ అని ఊరుకొండ పేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలమ్మ, ఉపాధ్యాయులు అన్నారు. శనివారం లూయీ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని ఊరుకొండ పేట ప్రాథమిక పాఠశాలలో లూయి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, శ్వేత రాణి, రమేష్, తబసుమ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నాగర్‌కర్నూల్ నియోజకవర్గం రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాదులోని కోకాపేట ఆయన స్వగృహంలో శనివారం పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మర్యాదపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎన్‌వి ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15 రోజులలో సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెలోకి వెళ్తాం

- ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



నవతెలంగాణ-అచ్చంపేట

సమగ్ర శిక్షలు కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలు 15 రోజులలో పరిష్కరించకపోతే మళ్లీ ఏ రోజైనా సమ్మెకు వెళ్తామని సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం అచ్చంపేట ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చారు. భవిష్యత్తు తరానికి బంగారు బాటలు వేసేది విద్యాసంస్థలు కానీ ఆ శాఖలో పనిచేస్తున్న మాకు ఉద్యోగ భద్రత లేదని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు



నవతెలంగాణ-ఊరుకొండ

ప్రతినిత్యం గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు రెక్కలు ముక్కలయ్యేలా కష్టపడి పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఊరుకొండ కమిటీ సమావేశం చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి, సీఐటీయూ మండల కన్వీనర్ పరశురాములు, బాలస్వామి, సువార్త, చెన్నయ్య నరసింహ, జంగయ్య, శంకరమ్మ అలివేలు, సీతమ్మ, నారాయణ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాతకు సన్మానం



నవతెలంగాణ-కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాతను హైదరాబాదులోని కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ తదితర నాయకులు ఆమెకు శాలువా కమిటీ సన్మానించారు.అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, కార్యదర్శి చిగుళ్ల పల్లి, శ్రీధర్, కర్మన్ ఘాట్ వైశ్య సంఘం కార్యదర్శి రమాకాంత్ ఉన్నారు.

పెద్దచెరువు కట్టపై చెట్ల తొలగింపు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో ఉన్న పెద్ద చెరువు కట్టపై చెట్లు మొలిచి పెద్దవిగా అవ్వడం వలన చెరువు కట్ట మధ్యలో చెట్ల వేర్ల ద్వారా కట్ట లీకేజీ అయ్యే ప్రమాదమున్నందున వీటిని గమనించి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సొంత ఖర్చులతో హిటాచిని తొలగించాలని ఎంపీపీ ఆదేశాల మేరకు శనివారం మాజీ ఎంపీటీసీ డి.రవికుమార్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ లు భీరం భాస్కర్ రెడ్డి, గడ్డిగోపుల పర్వతాలు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కుంటిపిల్ల రాముడు చెట్లను తొలగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగూరి రాంప్రసాద్, ముచ్చపోతు శంకర్, ఇరుగదిండ్ల మల్లేష్, తుమ్మనీగొంటి అర్జున్, వాటర్ వెంకటేష్, శాకుల వెంకటేష్, మద్దని రాముడు, బాలస్వామి, వస్త్రాల సలేశ్వరం, కావాలి కుర్మయ్య పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రధానం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్, సంతూర్ సౌజన్యంతో ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు ఆంధ్రజ్యోతి జిల్లా రిపోర్టర్ అబ్దుల్లా ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముత్యాల ముగ్గుల పోటీల్లో పెద్దకొత్తపల్లి పద్మావతి జూనియర్ కళాశాలకు చెందిన బి.జ్యోతి, ఎస్.కృష్ణవేణి పాల్గొని బి.జ్యోతి తృతీయ బహుమతి, ఎస్.కృష్ణవేణికి కన్సిలేషన్ బహుమతిని గెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు ఆంధ్రజ్యోతి జిల్లా రిపోర్టర్ అబ్దుల్లా ఖాన్ బహుమతులను అందజేశారు.

డప్పు కళాకారుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

తెలకపల్లి : మాదిగ రిజర్వేషన్ పోరాట జాతీయ కమిటీ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జ్ డప్పు స్వామి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు-వెయ్యి గొంతులు ప్రదర్శనలో భాగంగా ఏబీసీడీ వర్గీకరణ కోసం మండల కేంద్రంలోని యోగా భవనంలో మండల డప్పు కళాకారుల కమిటీని నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు బొప్పల్లి సుల్తాన్, జిల్లా ఉపాధ్యక్షులు, కే.శ్రావణ్ కుమార్, బైండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డప్పు లక్ష్మణ్, బిజినపల్లి మండల అధ్యక్షులు శివ, సీనియర్ నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కొమ్ము ఆనంద్, ఉపాధ్యక్షులు రెడ్డపాకుల పరమేష్, శివాజీ, బొప్పల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల మల్లేష్ బాబు, సహాయ కార్యదర్శులు విష్ణు, గౌతమ్ పల్లి, ముద్దుల రాజు, అనంతసాగర్, కోశాధికారి మల్లేష్ ప్రచార కార్యదర్శులు, చందు, బొల్లె జగన్, గౌరవ అధ్యక్షులు రెడ్డపాకుల రమేష్, చక్రవర్తి, బండారి సుధాకర్, రెడ్డపాకుల కృష్ణయ్య గుగ్గిళ్ల ప్రకాష్, సలహాదారులు బారిగారి రమేష్, గడ్డమీది ఆంజనేయులు, బి.శివ శంకర్, బాబు, సోషల్ మీడియా ఇన్చార్జ్ సంపత్, శివలను తదితరులను ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఊరుకొండ : మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన కదిరే లక్ష్మయ్య యాదవ్(50) అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పోలే లక్ష్మయ్య ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తక్షణమే స్పందించి బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పోలే లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆదిరాల లక్ష్మయ్య మాజీ వార్డు మెంబర్ లవకుశ యాదవ్, యాదగిరి, దేవేందర్, పులిమామిడి జంగయ్య, దామోదర్ రెడ్డి, పొలిమామిడి చిన్న, ధార వెంకటయ్య, మల్లయ్య, పెంటయ్య శ్రీశైలం, తదుపరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీలకు న్యాయం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం నూతన రేట్ల పెంపు జీవో విడుదల చేసి, పెంచిన రేట్లను అమలు చేసి వారికి న్యాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం నాగర్‌కర్నూల్ స్టాక్ పాయింట్ వద్ద సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పౌర సరఫరా సంస్థలో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికులు పోరాటాలు చేసిన సందర్భంగా బోనస్ రూ.6500 నుండి రూ.7500లకు పెంచి ఇస్తామని, నూతన రేట్ల అమలు తదితర అనేక హామీలను ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు సమ్మె కొనసాగిస్తామని, ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, సివిల్ సప్లై కార్మికులు సుదర్శన్, చంద్రయ్య, శ్రీశైలం, వెంకటయ్య, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం నూతన రేట్ల పెంపు జీవో విడుదల చేసి,పెంచిన రేట్లను అమలు చేసి వారికి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొల్లాపూర్ స్టాక్ పాయింట్ వద్ద సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికుల నిరవధిక సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై స్టాక్ పాయింట్ అధ్యక్షుడు బురాన్, కురుమయ్య, గోపాల్, స్వామి, రాజు, లక్ష్మణ్, మైబు, రామదాసు, లింగ స్వామి, మల్లేష్, మహేష్, సుధాకర్ పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం నూతన రేట్ల పెంపు జీవోను వెంటనే విడుదల చేసి, పెంచిన రేట్లను అమలు చేసి వారికి న్యాయం చేయాలని సీఐటీయూ ఆల్ అమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. సమ్మెలో ముఖ్యఅతిథిగా డి.ఈశ్వర్ శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అమాలీలు జి.రాములు, పి.ఎల్లస్వామి, జి.ఈశ్వర్, పెబ్బేటి లక్ష్మయ్య, గడిగోపుల రాముడు, బొక్కలయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (టీఎస్ యూటీఎఫ్) ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను, నూతన 2025 డైరీని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శనివారం ఆవిష్కరించారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన అచ్చంపేటకు చెందిన ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి జీవన్ కుమార్, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు, కొర్ర శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు రాములు, లలితాబాయి, బాబురావు, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోపాల్, మండల నాయకులు రామకృష్ణ, స్వామీలాల్, ధన్సింగ్, శ్రీను, బీచ్య, జానకమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణను శనివారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ఎస్సై రామన్ గౌడ్, మండలం నోడల్ అధికారి కురుమయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, యూటీఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు బి.నారాయణ, అధ్యక్షులు టీ.కుమారస్వామి, జనరల్ సెక్రెటరీ జీ.ఆంజనేయులు సుశీల, రుక్మోద్దీన్ కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు నరేందర్, యాదగిరి, మహేష్, చంద్రమౌళి, హరీష్, కరుణాకర్ సుచరిత, రాముడు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

- అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఏఎంఓ షర్ఫుద్దీన్

నవతెలంగాణ-బిజినేపల్లి

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఏఎంఓ షర్ఫుద్దీన్ అన్నారు. శనివారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్‌లో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభాపాటవ పరీక్షల్లో నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు.అనంతరం ప్రభుత్వ ఉన్న



త పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దిక్ హుస్సేన్ అధ్య క్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రసంగించి విద్యార్థులు దేశభక్తిని, సామాజిక విలువల పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అట్లాగే ఓటమిలో నుంచి గుణపాఠం నేర్చుకుని చేసిన తప్పులు మళ్ళీ చేయకుండా ఒక అనుభవంగా స్వీకరించి ముందుకు సాగాలని తెలిపారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమంటో, సర్టిఫికెట్, నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సోషల్ ఫోరం సెక్రటరీ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు విమలాదేవి,జి రాములు, క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపకులు రాఘవేందర్, ఉపాధ్యాయులు జయమ్మ, మాదారం చంద్రశేఖర్, అనిల్ కుమార్ రెడ్డి, కృష్ణయ్య కాజా గుడిపల్లి నిరంజన్, కృష్ణ కుమార్, శీను, వెంకటేష్, లక్ష్మణ్, వేణుగౌడ్, క్లాస్‌మెట్ రమణ అన్ని మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్య లక్ష్మీ

నవతెలంగాణ-కోడేరు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రతి చిన్నారికి వాక్సినేషన్ తప్పనిసరిగా అందించాలని, స్పేసింగ్ మెథడ్‌పై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్య లక్ష్మి ఆదేశించారు. శనివారం కోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పసుపులలో నిర్వహిస్తున్న వాక్సినేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి వాక్సినేషన్, ప్రసవాల రికార్డులు, ఆరోగ్య సేవల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజే షన్ అధికారి డా.రవి కుమార్ నాయక్, డీపీఓ రేణ య్య, డీవీఎల్ఎం కుమార్, ఏపీఓ రాజేష్, పర్యవేక్షణాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటిస్తూ పేషెంట్లకు అందుబాటులో ఉండాలని డీఎంహెచ్ఓ స్వరాజ్య లక్ష్మి సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను, అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆమె వెంట డీపీఓ రేనయ్య, రాజేష్, కుమార్లు, డాక్టర్ మనస్విని, సిహెచ్ఓ శ్రీనివాసులు, సిబ్బంది వినోద్, దేవమ్మ, శివ, అలివేల, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.



అన్నీ ఖాళీ కుర్చీలే.. గోడు వినేదెవరూ..?





నవతెలంగాణ-తిమ్మాజీపేట

తమ సమస్యలు చెప్పుకుందామని వస్తే అన్నీ ఖాళీ కుర్చీలే.. గోడు చెప్పుకుందామంటే గోడలు తప్ప అక్కడ మరో దిక్కే లేదు. తిమ్మాజీపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ దుస్థితి ఇది. ఉదయం 10:30 గంటలకే అధికారులు వస్తారని అనుకొని ఎంతోమంది గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చారు. 11 గంటలు దాటిన ఒక్క అధికారి కూడా కార్యాలయంలోకి అడుగుపెట్టలేదని తహసీల్దారు కార్యాలయానికి వచ్చిన కొందరు ఫోటోలు తీసి వాట్సాప్ గ్రూపులో ఖాళీ కుర్చీల ఫోటోలు వేశారు. దీంతో అక్కడికి వచ్చిన ఎంతో మంది అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ సమయపాలన పాటించకుంటే ఎట్లా.. వీరిని అడిగే వారు లేరా అంటూ మండిపడ్డారు. నిత్యం ఇదే పరిస్థితి ఉంటుందని ఉన్నతాధికారులు దృష్టి సాధించాలని వివిధ గ్రామాల నుంచి వస్తున్న ప్రజలు కోరుతున్నారు.





90 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

- కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్ అవంతి

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని సాయిన్‌పల్లి మార్కండేయ రిజర్వాయర్ ఎత్తిపోతలలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు రూ.90 లక్షలు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మంజూరు చేయించారు. శాయినిపల్లిలో 35మంది రైతులకు గాను రూ.60 లక్షల 55 వేలు 684, గంగారంలో 25 మంది రైతులుగాను రూ.28 లక్షల 72 వేలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాల రైతులు ప్రజాప్రతినిధులు మొత్తం రూ.90 లక్షలు మంజూరు కావడంతో సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు. రైతుల అమౌంటు మంజూరు కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు మాజీ సర్పంచ్ అవంతి, కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

'సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'



నవతెలంగాణ-అచ్చంపేట

ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే అంబేద్కర్ ప్రజా భవన్‌లో నియోజకవర్గంలోని వివిధ మండలాల గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ 270 చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ 137 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 23న ప్రవేశ అర్హత పరీక్ష

నవతెలంగాణ-అచ్చంపేట

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జనరల్ గురుకులాల పాఠశాలల్లో 5వ తరగతి, 9వ తరగతిలలో అడ్మిషన్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తీగల అంజయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం కొన్ని మార్పులు చేసిందని తల్లి దండ్రులు, సంరక్షకులు అవగాహన చేసుకుని గమనించుకోవాలని సూచించారు. ఇంతకుముందు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ ఉంటే చాలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది.కానీ ఇప్పుడు ఆన్‌లైన్ దరఖాస్తు వెంటనే కులం, ఆదాయం ఇతర సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 2 వరకు పూర్తిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. జత చేయాల్సినవి కులం, ఆదాయం సర్టిఫికెట్లు, గ్రామీణ ప్రాంతాల వారి ఆదాయం రూ.లక్షా 50 వేలు, పట్టణ వాసుల వారి ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి. బర్త్ సర్టిఫికెట్ బోనఫైడ్, ఆధార్ కార్డ్, ఇవాళ దిగిన పాస్ ఫోటోలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు.

విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన జబ్బు వెంకటేష్‌కు చెందిన పాడి ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ వైర్ తగిలి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జబ్బు వెంకటేష్ తన వ్యవసాయ పొలంలో రోజూ మాదిరిగానే తన పాడి ఆవులను కట్టివేసి ఇంటికి రాగా సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ వైర్‌తో విద్యుత్ షాక్ తగిలి పాడి ఆవు మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది, పశు వైద్య సిబ్బంది వెంకటేష్ వచ్చి ఆవుకు పోస్టుమార్టం నిర్వహించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి గొప్ప వరమని కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ అన్నారు. శనివారం కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు తాళ్ళ నర్సింహాపురం గ్రామంలో పలువురు అనారోగ్యంతో బాధపడుతున్నడంతో వారికి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సీఎం సహాయ నిధి నుంచి వైద్య ఖర్చు లను మంజూరు చేయించి, వాటికి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులున్నారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

మండలం మార్చాల గ్రామానికి చెందిన కడారి వెంకటయ్య రోడ్డు ప్రమా దంలో గాయపడగా అతనికి కాంగ్రెస్ యువజన విభాగం నాయకులు ఆశాదీప్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన హుస్సేన్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు సమకూర్చిన రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి 25కేజీ బియ్యాన్ని కాంగ్రెస్ నాయకుడు మేస్త్రి తిరుపతయ్య అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్, గ్రామ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆదిరాల యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దున్న భాస్కర్, భారతీ సుధాకర్ రెడ్డి, విజయ డెయిరీ వైస్ చైర్మన్ రామచంద్రయ్య గౌడ్, మేకల పాండు, డీలర్లు దస్తగిరి, ఆవ గణేష్, మార్గాల రవి, పోలే రవి, ఆవ తిరుపతయ్య, మాజీ వార్డు సభ్యులు బాల కిష్టి గౌడ్, రాంరెడ్డి, తాండ్ర శ్రీను, ఆంజనేయులు, శ్రీనివాసులు, యువజన నాయ కులు కుర్మయ్య, బీరయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ సమ్మన్ నిధిలబ్దిదారుల పరిశీలన



బిజినేపల్లి : మండలంలోని మంగనూరులో ఇంటింటికి తిరిగి లబ్దిదారులను గుర్తిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు బిజినేపల్లి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా లబ్దిపొందుతున్న రైతుల భౌతిక పరిశీలన కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపట్టినట్లు ఏఈవో క్రాంతి కుమార్ తెలిపారు. మండలంలోని మంగనూరులో శనివారం ఇంటింటికి తిరిగి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి లబ్దిదారుల వివరాలు, ఫోటో తీసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మంగనూరు క్లస్టర్ పరిధిలోని గౌరారం, గౌరారం తాండల్లోని 95మంది లబ్దిదారులను నమోదు చేసుకొని ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

రైతులు పొలాల్లో వరి కోతలను కాల్చకండి

- వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి



నవతెలంగాణ-ఊట్కూర్

రైతులు పొలాలలో వరి కోతల తర్వాత అవశేషాలను కాల్చడం వల్ల నష్టం జరుగుతుందని వీటిని కాల్చరాదని మండల వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి అన్నారు ఆయన నవ తెలంగాణ తో మాట్లాడుతూ వరి అవశేషాలను కాల్చకుండా పునట్టి సంస్కరణలు చేసుకోవటం వల్ల భూమి ఆరోగ్యంగా మెరుగుపడేలా పర్యావరణ పరిరక్షణ ఉండేలా చేస్తుందన్నారు. వరి కోతల తర్వాత అవశేషాలను కాల్చటం వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు.పోషకాల నష్టం. నైట్రోజన్ ఫర్స్పరస్ పొటాషియం వంటి పోషకాలు ఆవిరిపోతాయని దీనితో భవిష్యత్తు పంటలు కోసం అందుబాటులో ఉండవు. వాయు కాలుష్యం. కాల్చడం వల్ల వాయు కాలుష్యం ఏర్పడి ఊపిరితిత్తుల సమస్యలకు దారితీస్తుందన్నారు. కీటకాల పెరుగుదల, తగలబడకుండా ఉన్న ఆవశేషాలు, కీటకాలు అలాగే వ్యాధులకు నివాసులుగా మారుతాయన్నారు. జీవవైవిద్యం తగ్గటం, మట్టిలోని సుష్మ జీవులు దెబ్బతిని భూమి సంతులనం కోల్పోతుందన్నారు. నీటి నిల్వ తగ్గటం కాల్చడం వల్ల మట్టిలో నీటి నిల్వ సమర్థం తగ్గి భవిష్యత్తు పంటలకు ఎక్కువ నీటి అవసరం ఉంటుంది. వరి కోయల అవశేషాలను కులింప చేయటం(డికంపోజ్) ఎస్ఎస్పీ సింగల్ సూపర్ ఫాస్ఫేట్ విధానం గురించి వివరించారు. ఎస్ఎస్పీ వాడటం ఎకరానికి 50 కిలోల ఎస్ఎస్పీ అలాగే 10 నుంచి 15 కిలోల యూరియా వరి కోయల ఆవిశేషాలపై జల్లాలి నీరు పెట్టడం నీటి తడి ద్వారా డికంపోజింగ్ వేగవంతం చేయాలి రోట వేటర్ ఉపయోగం. వరి ఆవశేషాలను రోటా వేటర్ ద్వారా మట్టిలో కలియదున్ని పోషకలను విడుదల చేయాలి. డికంపోజింగ్ సమయం. 20 నుంచి 30రోజులు కోయలు ఆవవశేషాలు పూర్తిగా కూలిపోతాయన్నారు. ఎస్-ఎస్పీ ప్రయోజనాలు, పోషకాలు అందుబాటులోకి రావడం, ఫాస్పరస్ సల్ఫర్ పంటలకు ఉపయోగకరంగా మారుతాయి.మట్టి నాణ్యత పెంపు మట్టిలో జీవన సత్యం పెరిగి ఉత్పదకతా మెరుగవుతుందన్నారు. ఖర్చు తగ్గింపు, రసాయన ఎరువుల అవసరం తగ్గుతుందన్నారు. పర్యావరణానికి మేలు పంట ఆవశేషాల దహనాన్ని తగ్గించడం ద్వారా వాయు కాలుష్యం తగ్గుతుందన్నారు. రైతులు పంట ఆవశేషాలను కాల్చకండి ఎస్ఎస్పీ, యూరియా ఉపయోగించి డికంపోజ్ చేయాలని, ఇది మట్టిని పుష్కలంగా చేస్తుందని పర్యావరణాన్ని కాపాడుతుందని అలాగే భవిష్యత్తు పంటలకు దిగుబడి పెంచుతుందన్నారు.

కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకురావాలి

నవతెలంగాణ-ఊట్కూర్

రైతుల దగ్గర ఉన్న పత్తిని త్వరలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకున్న రావాలని వ్యవసాయ శాఖ సీసీఐ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. పత్తిని అమ్మకుండా రైతుల నిలువ చేయకుండా ఎప్పటికప్పుడు సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకున్న రావాలని రైతులకు సూచించారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తి కొనుగోలు తగ్గిపోయిందని, వీటికి కారణం రైతుల నుంచి పత్తి రావటం లేదని సీసీఐ అధికారులు పేర్కొన్నారు. పత్తి సాగు చేసిన రైతుల ద్వారా వచ్చిన పత్తిని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయటం జరుగుతుందని సీసీఐ అధికారులు పేర్కొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- రాజ్ కుమార్ రెడ్డి
- కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధానం



నవతెలంగాణ-ధన్వాడ

శరీర దారుఢ్యానికి, మానసిక వికాసానికి కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. మా కేశవ్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఫౌండర్ వ్యవస్థాపకులు కేశవ్ మాస్టర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కరాటే విద్యార్థినీ, విద్యార్థులకు శనివారం నారాయణపేట పట్టణంలోని ఎస్.ఆర్.గార్డెన్స్‌లో బెల్టుల ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులను అందజేశారు. అంతకుముందు కరాటే విద్యార్థులు పలు విన్యాసాలు, ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడా రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో కేశవ్ కరాటే అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్, అనురాధ, మహేశ్వరి, రాకేష్, వైశాలి, ఆరాధ్య, ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

మైనారిటీ సోదరుల సంబరాలు



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ ప్రాంతంలో మార్కెట్ యార్డ్ నందు మన మైనారిటీ సోదరుడిని మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నుకున్నందుకు మైనారిటీ సోదరుల తరఫునుంచి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేశారు. మైనారిటీ జననికానికి చాలా ఆనందంగా ఉందని కో-ఆప్షన్ నెంబర్ శంషుద్దీన్ కొనియాడారు. అదే విధంగా మైనారిటీలను గుర్తించి సలాం బిన్ ఉమర్‌ని ఎన్నుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు. అదేవిధంగా డ్రిగన్ షోటో ఖాన్ కరాటే, స్పోర్ట్స్ కరాటే మాస్టర్లు నూతన డైరెక్టర్ సలాం బిన్ ఉమర్‌ని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కరాటే చీఫ్ ఎగ్జామినర్ సి.అమ్రేష్, ఉపాధ్యక్షులు అంజన్ ప్రసాద్, కరాటే మాస్టర్లు వెంకటేష్, శివపుత్ర పాల్గొన్నారు

విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో లిటిల్ స్టార్‌కు రెండో బహుమతి

నవతెలంగాణ నారాయణపేట

జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రెండవ రోజు శనివారం నిర్వహించిన విద్య వైజ్ఞానిక సైన్స్ ఫెయిర్ లో జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్ హై స్కూల్ కు చెందిన ఉనేజా ఫాతిమా బృందానికి జిల్లా లేవల్ లో జూనియర్స్ విభాగంలో రెండవ బహుమతి పొందారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పి.కిరీటి మనోహర్ గౌడ్ విద్యార్థి బృందాన్ని అభినందించి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల అధ్యాపక బృందం ఉనేజ ఫాతిమా బృందానికి పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి. ఉమా మనోహర్ గౌడ్, ప్రిన్సిపల్ సాయిలు, రేణుక, పిఈటి గణేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-ఊట్కూర్

కొత్తపల్లి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ మక్తల్ నియోజకవర్గం డాక్టర్ వాకిడి శ్రీహరికి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామ రహదారి పూర్తిగా గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు. వర్షాకాలంలో అయితే చాలు మట్టి రోడ్డుపై మరింత గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనాలు ఆటోలు ఈదుల బండ్లు బాటసారి కాలినడక వెళ్లాలన్నా చాలా ఇబ్బందికరంగా మారిందని వారు పేర్కొన్నారు. తమ గ్రామానికి అంబులెన్స్ రావాలన్నా రోడ్డు బాగాలేకపోవటంతో సకాలంలో వాహనం చేరుకోలేని పరిస్థితి నెలకున్నదన్నారు. మట్టి రోడ్డు ద్వారా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని తీసుకుని వెళ్లి బీటి రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. వినతిపత్రం అందించిన వారిలో గ్రామస్తులు ఆర్.నర్సింలు టి.రామాంజనేయులు, కే.నాగప్ప, ఆర్.నరసింహ, వై.బలరాం తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ



నవతెలంగాణ-నారాయణపేట

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై వేడుకలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్‌లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, ఆర్డీవో మేఘా గాంధీ, డీఎస్పీ నల్లపు లింగయ్య, అర్అండ్ బీ డీఈ రాములు, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత వాల్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఈనెల ఒకటి నుండి 31 వరకు జరిగే రోడ్డు భద్రత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మేఘా గాంధీ, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ అండ్ బీ డీఈ రాములు, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, డీఎంహెచ్వో డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి, డీపీఆర్ఓ రషీద్, డీఈఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల నిరసన దీక్షలు





నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందర శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు నిరసన దీక్షలు నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకట్రామా రెడ్డి, బలరాం మద్దతు తెలుపుతూ ప్రసంగించారు. మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ కోశాధికారి సాయిలు అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ లో, మున్సిపాలిటీలలో సుమారుగా 60 వేల మంది కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ పే తదితదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులు పని చేస్తున్నారని, వీరికి కనీస వేతనం అమలు చేయకుండా శ్రమ దోపిడీకి ప్రభుత్వాలే పాల్పడుతున్నాయని విమర్శించారు. సంవత్సరాల తరబడి పనిచేసిన పర్మినెంట్ విషయం ప్రభుత్వాలు ఎత్తడం లేదని, కనీస వేతనం అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన వారికి ప్రమోషన్ల సౌకర్యం కల్పించడం లేదని, కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు లేకుండా పని అప్పజెప్తున్నారని, దీంతో ప్రమాదం బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవడానికి నష్టపరిహారం చెల్లించడం లేదని విమర్శించారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు పర్మినెంట్ కార్మికులతో సమానంగా చేస్తున్నప్పటికిని పర్మినెంట్ వర్కర్‌తో సమానంగా వేతనం అందించడం లేదని అన్నారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును ఈ ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని విమర్శించారు. శాశ్వతమైన పనులకు శాశ్వతమైన కార్మికులను కేటాయించాలని సుప్రీంకోర్టు, భారత రాజ్యాంగం చెబుతున్నప్పటికీని ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో పీఆర్సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ పేని కనీస వేతనంగ చెల్లించే ఆనవాయితీ ఉన్నప్పటికిని జీవో నెంబర్ 60 తీసుకొచ్చి మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాలలో కోత విధించారని విమర్శించారు. 11వ పీఆర్సిలో మినిమం బేసిక్ పే రూ.19 వేలు ఉండగా నేడు మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనంగా రూ.16,600 మాత్రమే అమలు చేస్తున్నారని అన్నారు. పట్టణాల విస్తీర్ణం పెరుగుతావుంది, జనాభా పెరుగుతావుంది, దానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచడం లేదని అన్నారు. ఉన్న కార్మికుల పైనే పని భారాన్ని వేస్తున్నారని అన్నారు. పట్టణ కేంద్రాల్లో వివిధ పార్కులలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చెత్త సేకరణ ఆటో డ్రైవర్స్‌కి మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని లేనిపక్షంలో జనవరి 6న సోమవారం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని, అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ కార్మికులందరూ నిరవధిక సమ్మెలో పాల్గొంటారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో మున్సిపల్ కమిషనర్ సునీతకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కోశాధికా కే.సాయిలు, నాయకులు మల్లేష్, వెంకటేష్, నారాయణ, అనిల్, నాగరాజు, గోపి, కేశవులు, నర్సిములు, లింగప్ప, బుగ్గప, విజయ్, గణేష్, పద్మమ్మ, వెంకటమ్మ, నీలమ్మ, సావిత్రమ్మ, శంకరమ్మ, బి.కిష్టమ్మ కార్మికులు పాల్గొన్నారు.

మక్తల్ : తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి గోవింద్ రాజ్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలలో సుమారు 65వేల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ తదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. అనంతరం మక్తల్ పట్టణ మున్సిపల్ అధికారికి వినపత్రం అందజేశారు. కార్యక్రమంలో కరైమ్ కృష్ణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు, సయ్యద్ జాకీర్ హుస్సేన్, పట్టణ మున్సిపల్ అధ్యక్షులు, టీ.మూర్తి, వెంకటగిరి, మారెప్ప, జి.కురుమూర్తి రాఘవరెడ్డి, అమర్, అనిత, పి.రాజు, ఆనంద్ కుమార్, షరీఫ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

9న రైతు డిమాండ్ డేగా జరుపుకుందాం



నవతెలంగాణ-ఊట్కూర్

ఈనెల 9 రైతు డిమాండ్ డే జరపాలని, సాగు భూములకు రైతు భరోసా ఒకేసారి ఇవ్వాలని, రైతు రుణమాఫీ సమగ్రంగా అమలు చేయాలని రైతు పంటలకు గిట్టుబాటు ధరల ఎంఎస్పి చట్టబద్ధం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయూకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి.వెంకట్ రెడ్డి అన్నారు. డిమాండ్ అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9న రైతాంగ సమస్యలపై డిమాండ్ డేగా జరపాలని కోరుతూ మండలం పరిధిలోని బిజ్వార్ గ్రామంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు జి.వెంకట్ రెడ్డి, మండల నాయకులు లొట్టి గోవిందు, గ్రామ అధ్యక్షులు పోర్ల నరసింహ, కార్యదర్శి గుయ్యాలి రవీందర్రెడ్డి రైతు ప్రజల డిమాండ్ల కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. విత్తనాల నుంచి మార్కెట్ రైతుల అన్ని సమస్యలను రైతులకు డిసెంబర్ 23 2024న ప్రకటించారన్నారు. పంటలకు కనీస మద్దతు ధరల, కీ ఎమ్మెస్ పి చట్టం చేయలేదని కార్పొరేట్ చట్టాలకు పరోక్షంగా మద్దతుగా ఉన్నారని విధానాలు అమలు చేస్తా ఉన్నారని ఆరోపించారు. విదేశీ స్వదేశీ కార్పొరేట్లకు గ్రామీణ ధనిక వర్గాలకే విత్తన మార్కెట్ అప్పగిస్తున్నదన్నారన్నారు. భారత్ అన్నదాత భారత్ కా భాగ్య విధాత అని పిలుస్తున్నప్పటికీ కార్పొరేట్లకు వ్యవసాయాన్ని కట్టబెట్టడమేనన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం సాగ భూములకు రైతు భరోసాను రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు, రైతులకు వారికి భూమిని ఇవ్వాలన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం ఇల్లు లేని వారికి ఇల్లు ఆశ్రయం కల్పించాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 9న ప్రజల డిమాండ్ గా రైతాంగం, ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదారం తిమ్మప్ప, కమ్మ కోడల ఆశప్ప, పీవైఎల్ నాయకుడు బాలకృష్ణ గౌడ్, రాజు, శ్రీనివాసులు ప్రజలు పాల్గొన్నారు.

మక్తల్ : ఈనెల 9న డిమాండ్ డే గా జరపాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయూకేపీఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు అన్నారు. శనివారం మక్తల్ పట్టణంలోని ఐబిలో అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయూకేపీఎస్ ఆధ్వర్యంలో జనవరి 9 డిమాండ్ డే పోస్టర్ ఆవిష్కరణ చేశారు. సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏ ఐ యు కె పి యస్ నాయకులు , మహమూద్, పరశురాంగౌడ్, చెన్నకేశవ గౌడ్ భీమన్న, నరసింహులు, చంద్రశేఖర్, నరసింహ,హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



రేషన్ కార్డుల కోసం ఎదురుచూపు

-ఈసారైనా రేషన్ కార్డులు వచ్చేనా..



నవ తెలంగాణ ఊట్కూర్

కొత్త రేషన్ కార్డులు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు కోసం ప్రకటిస్తాదని అర్హులైన రేషన్ కార్డుదారులు ఎదురుచూస్తున్నారు గత కొన్ని సంవత్సరాలు నుండి రేషన్ కార్డులు అందాక రేషన్ కార్డులు లేనివారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కొత్తగా జారీ చేసే రేషన్ కార్డులు స్మార్ట్ కార్డుల రూపంలో ఉంటాయని కొంత ప్రచారం మండలంలో జరుగుతుంది ప్రభుత్వం నుంచి విధివిధానాలు విడుదలయితే తప్ప వీటిని పై స్పష్టత వచ్చే అవకాశం లేదని తెలుస్తుంది రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నూతన రేషన్ కార్డులు ప్రక్రియ కు ముందడుగు పడుతుందని చెప్పడంతో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి గతంలో సంకేతిక తప్పిదలతో కొంతమంది పేర్లు రేషన్ కార్డుల నుంచి తొలగిపోయాయి మరి కొంత మంది పేర్లు నమోదు ప్రక్రియ జరగకపోవడంతో మరోపక్క కొత్తగా వివాహమై జంటలకు సైతం కొత్త రేషన్ కార్డులు అందకపోవటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మరి కొంతమంది పిల్లల వివరాలు రేషన్ కార్డులో నమోదు చేసేందుకు ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నారు రేషన్ కార్డులు లేకపోవడంతో ఉచిత విద్యుత్ సబ్సిడీ గ్యాస్ ఆరోగ్యశ్రీ విద్యార్థుల స్కాలర్షిప్ తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యే అవకాశం అందటం లేదని రేషన్ కార్డులు లేని అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి రేషన్ కార్డులు ఎప్పుడు వస్తాయని అడిగే పరిస్థితి ప్రజల వ్యక్తం అవుతుంది త్వరలో సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం పేర్కొనడంతో పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు సన్న బియ్యం ప్రభుత్వం సరఫరా చేస్తే ఇకపై లబ్దిదారులు గ్రామీణ పట్టణ ప్రాంతాల లో అక్కడక్కడ బియ్యాన్ని విక్రయించ కోకుండా లబ్దిదారులు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంది

-పథకం రావాలన్నా రేషన్ కార్డు తప్పనిసరి

ప్రభుత్వం పేదలకు అందించే ఏ పథకం రావాలన్నా ఇప్పటివరకు రేషన్ కార్డులు ఉండాల్సింది ఉంటుంది రేషన్ కార్డులు లేని వారు అర్హులు ఉన్న పథకాలు వర్తించటం లేదు. దీంతో పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గతంలో రేషన్ కార్డుల కోసం పేద ప్రజలు అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నారు దరఖాస్తు చేసుకున్న కార్డు జారీ ప్రక్రియ మాత్రం ముందుకు సాగలేదని మండల ప్రజలు పేర్కొంటున్నారు మండలంలో 26 చౌక ధర దుకాణాలు ఉన్నాయి దాదాపు 13300 రేషన్ కార్డులు ఉన్నాయి రేషన్ కార్డులు లేకపోవడంతో సంక్షేమ పథకాలకు దూరమయ్యే అవకాశం కలుగుతుంది. త్వరలో అర్హులైన లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు అందుతాయని తెలిసి అర్హులైన లబ్దిదారుల కు ఆశలు చిగురిస్తున్నాయి

స్థానిక ఎన్నికల పోటీలపై జోరుగా చర్చ



నవతెలంగాణ-ఊట్కూర్

స్థానిక సంస్థల ఎన్నికల పై ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ఏ క్షణమైనా ప్రకటన చేయవచ్చునా వార్తల నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో ఎన్నికల్లో పోటీ చేయటంపై జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి ఇప్పటికే తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పోటీ చేసేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తుండగా మరో పక్క నాయకులు కూడా తాము పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 220 వార్డులు ఉన్నాయి తాము పోటీ చేసేందుకు పార్టీ పెద్దల అనుమతి ఉండాలంటూ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు వారిని కలిసి వినిపించుకుండేందుకు సిద్ధమవుతున్నట్లు మండలంలో చర్చ జరుగుతుంది తమ తమ బలం నిరూపించేందుకు సిద్ధమవుతున్నారు గత స్థానిక ఎన్నికల సమయంలో రిజర్వేషన్లు ప్రకటించిన సమయంలో వచ్చే సారి కూడా ఇవే రిజర్వేషన్లు ఉంటాయా లేక మారుతాయా అనే కోణంలో మండలంలో చర్చ కొనసాగుతుంది మరోపక్క మారిన పరిస్థితుల నేపథ్యంలో రిజర్వేషన్లు మార్చవచ్చని కేటగిరీల వారీగా రిజర్వేషన్లు స్వల్పంగా మారే అవకాశాలు లేకపోలేదని చర్చ జరుగుతుంది గ్రామాలలో ఎన్నికల హడావుడి ప్రారంభమైనట్లు తెలుస్తుంది

ధన్వాడ ఎస్సీ హాస్టల్ భూమిని సర్వే చేయాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



నవతెలంగాణ- ధన్వాడ

ధన్వాడ గ్రామంలోని సాంఘీక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ తహసీల్దార్ గారికి శనివారం పిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంఘీక సంక్షేమ శాఖ హాస్టల్ కోసం కేటాయించిన భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నా అధికారులు కనీసం స్పందించడం లేదన్నారు.ధన్వాడ గ్రామంలో విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నయని,ఇందుకు పంచాయతి అదికారులు సైతం అక్రమార్కులకు సహకరిస్తున్నారని ఆరోపించారు.తక్షణమే ఎస్సీ హాస్టల్ భూమిని సర్వే నిర్వహించి హద్దులు నిర్ధారించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్, బీఎస్పీ నాయకులు అజయ్, బాల్ చందర్, వెంకటయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులు



నవ తెలంగాణ ఊట్కూర్

నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా విద్యా వైజ్ఞానిక లో మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామ జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు నమిస్ రది యా మాహిన్, మదియా బేగం జోహార్ మరిమ్. సనా బేగం కు జిల్లా ఫస్ట్ ర్యాంక్ రావటం పట్ల పాఠశాల ఉపాధ్యాయుల బృందం మోహిఉద్దీన్. గులాం రసూల్ వసీం ఫాతిమా నసీమా బేగం గ్రామస్తులు డి హుస్సేన్ వందే నమాజ్ .ఎస్ఎం షకీల్ అజలాపూర్ జావిద్. బాబా జాకిర్ ఇర్షత్ రహమత్ సల్మాన్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ తో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు రాబోయే రోజుల్లో వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్లాలని ఆశించారు రాబోయే రోజుల్లో చదువుతోపాటు సై న్స్ ఆటలు తదితర రంగాల్లో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదిగి గ్రామం పాఠశాల తల్లిదండ్రుల పేరు తీసుకురావాలని సూచించారు

అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 1,3,5 సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ నారాయణపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 1,2,3 సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించుటకు చివరి తేదీ 30 జనవరి 2025 వరకు ఉందని స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు సంబంధించిన వివరాలు కోసం స్టడీ సెంటర్ నారాయణపేట నందు సంప్రదించగలరని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ -గద్వాల
ఆదివారం | జనవరి 05. 2025 | www.navatelangana.com

శ్రీతిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సినీనటి డిస్కో శాంతి

నవతెలంగాణ-మల్దకల్



మండల కేంద్రంలోని శ్రీస్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రముఖ సినీ నటుడు కీర్తిశేషులు శ్రీహరి సతీమణి డిస్కో శాంతి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా దేవాలయ అన్నదానానికి రూ.5016లు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సూర్య ప్రకాష్ రెడ్డి, చంద్రశేఖర రావు, రేపల్లె కేశవర్ధన్ రెడ్డి, సవారన్న తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ -ధరూర్



జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం కావస్తున్న సందర్భంగా బి ఎన్ సంతోష్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు అలాగే 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా మాజీ యూత్ జనరల్ సెక్రెటరీ బిఆర్ ఇమ్మానియేల్ గద్వాల మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ జంగంపల్లి వెంకట్ రాములు మల్దకల్ మండల యూత్ జనరల్ సెక్రెటరీ బిజ్వారం రాజ్ కుమార్ జంగంపల్లి శ్రీను యాదవ్ పాల్గొన్నారు

అలంపూర్ అభివృద్ధికి సహకరించాలి

- సీఎండీఏ టీకే. శ్రీదేవి ని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-అలంపూర్

అలంపూర్ అభివృద్ధికి సహకరించాలని సీఎండీఏటీకే. శ్రీదేవి ని శనివారం హైదరాబాద్ లోని సీఎండీఏ కార్యాలయం నందు అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ మాట్లాడుతూ అలంపూర్ మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, దినసరి కూలీలుగా ఉన్న మున్సిపల్ కార్మికులను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎండీఏ టికె.శ్రీదేవి పెండింగ్ లో ఉన్న పనులను కూడా వీలైన నిధులను మంజూరు చేసి అలంపూర్ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

108 అంబులెన్స్ ను తనిఖీ



నవతెలంగాణ గట్టు

మండల కేంద్రంలోని శనివారం నాడు ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర ఉన్న 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన 108 జిల్లా అధికారి డి రత్నమయ్య వీధిలో భాగంగా గట్టు 108 అంబులెన్స్ లోని రికార్డులు పరిశీలించారు. అలాగని ఆక్సిజన్ మెడికల్ ఎక్విప్మెంట్ మెడిసిన్స్ చెక్ చేశారు. ఈ సందర్భంగా గట్టు మండల ప్రజలందరూ అత్యవసర పరిస్థితుల్లో 108 కాల్ చేసి వినియోగించుకోవాలన్నారు. 108 అంబులెన్స్ 24 గంటలు గట్టు ప్రైమెరీయల్ సెంటర్ దగ్గర అందుబాటులో ఉంటుంది. 108 కి కాల్ చేసిన ప్రతి ఒక్కరికి దగ్గరకు మా సిబ్బంది తక్షణమే బయలుదేరి 10 నుంచి 15 నిమిషాలలో సేవలందించడానికి సిద్ధంగా ఉన్న 108 అంబులెన్స్ వించుకోవాలని గట్టు మండల ప్రజలకు తెలియజేశారు. అంతేకాకుండా 108 సిబ్బంది ఎవరైనా ప్రజలకు ఇబ్బంది పెట్టి ఉంటే జిల్లా అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు ఆయనతోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు ఆంగ్ల భాష యొక్క ప్రాముఖ్యత



నవతెలంగాణ -ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలంలో శనివారం విద్యార్థులకు ఆంగ్ల భాష యొక్క ప్రాముఖ్యత తెలియజేయాలనే ఉద్దేశంతో ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఇంగ్లీష్ ఫేస్ట్ జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం మొదటి భాగం నుండి ఇప్పటివరకు తరగతి గదిలో నేర్చుకున్నటువంటి ఇంగ్లీష్ పాఠంశాలను యాక్టివిటీలు, మోడలు, చార్ట్స్ రూపంలో తరగతి గదిలో టీచర్స్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు వాళ్ళు నేర్చుకున్నటువంటి పాఠంశాలను వారి తల్లిదండ్రులకు వివరించడం జరిగినది దీనివలన పిల్లలకు ఇంగ్లీష్ సబ్జెక్టు పాఠంశాలను, ఇంగ్లీష్ గ్రామర్ ఎంతవరకు నేర్చుకున్నారో తల్లిదండ్రులకు కూడా అర్థమయ్యే విధానంలో తెలియపరిచేలా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి , డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి , ప్రిన్సిపాల్ నందిని కేని, ఆంగ్ల ఉపాధ్యాయులు పద్మ , అమిర్ సింగ్ , లావణ్య , రాగసుధా , సునంద , రేవతి, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న లైఫ్ చేంజ్ ఫౌండేషన్ చెర్మెన్

నవతెలంగాణ ధరూర్

ధరూర్ మండలంలోని వృద్ధాప్యంలో ఉన్న వికలాంగుడు ఆటోల కోసం బస్సు కోసం వెయిట్ చేస్తూ ఉన్నాడు అతనితో పాటు తన భార్య వృద్ధురాలు కూడా ఉంది అతను ఆటో ఎక్కించడానికి ఏ ఒక్కరు కూడా పిలువగా ముందుకు రాలేదు. అయితే ఆ దారిన వెళుతున్న లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గమనించి వృద్యాపంలో ఉన్న వికలాంగుడిని బులేరో వాహనం లో ఎక్కించి ఆటో డ్రైవర్ తో మాట్లాడి తన గమ్య స్థలానికి క్షేమంగా చేర్చండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో ఇద్దరు యువకులు సహాయ పడ్డారు. మనము వెళ్ళే దారిలో ఎంతో మంది సహాయం కోసం ఎదురు చూస్తుం టారు ఈ రోజున చాల మందిలో నాకెందుకు నాకేమీ అవసరం అని మానవత్వం చూపకుండా వెళ్తుంటారు. ప్రతీ ఒక్కరూ మీకు చేతనైన సహాయం చేయగలరని లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరుషరాముడు తెలిపారు.



కార్మికులపై అణచివేత విధానాలు విడాలి.సీఐటీయూ

నవతెలంగాణ -ధరూర్

సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికుల పై అణచివేత విధానాలకు స్వస్తి పలికి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అధికార యంత్రాంగం కృషి చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు శనివారం జిల్లా కేంద్రంలోని స్టాక్ పాయింట్ వద్ద హమాలి కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలో భాగంగా కార్మిక వర్గానికి అనేక హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా అభాసు పాలైందని ప్రస్తుత సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె విషయంలో కూడా అటువంటి విదానాలు అనుసరించి,నిరంకుశంగా వ్యవహరించ వద్దని హెచ్చరించారు కార్మికుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం అనుసరించిన ఏక పక్ష విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం కూడా అనుసరించడం బాధాకరమన్నారు కార్మిక వర్గ పోరాటాల సందర్భంగా సంఘాలను చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిరంకుశత్వంతో అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని కార్మికులపై కక్ష సాధింపు విధానాలకు పాల్పడితే సహించేది లేదని అన్నారు అధికార యంత్రాంగం బెదిరింపు ధోరణితో కాకుండా ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా కోరారు సమ్మె నోటీసు ఇచ్చినప్పటినుండి సమస్యల పరిష్కారం కోసం కాకుండా ప్రత్యామ్నాయల గురించి ఆలోచించడం ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిదర్శనం అన్నారు ప్రభుత్వం సమ్మె విచ్చిన్నం చేసే కుట్రలకు పాల్పడుతున్నదని,గతంలో కూడా కార్మిక వర్గం ఉద్యమాలను ఉధృతం చేసి ప్రభుత్వాల మెడలు వంచి తమ హక్కులను సాధించుకున్న విషయాన్ని కార్మిక వర్గం మరువరాదని ,ఐక్య పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి ఇచ్చిన హామీలకు సంబంధించి జీవోను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ సివిల్ సప్లై యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి శివకృష్ణ నాయకులు నరేష్ గోవిందు చిన్న నందకిషోర్ అంజనేయులు సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్ కు బస్సుల సంఖ్యను పెంచాలి: మున్సిపల్ చైర్ పర్సన్, టీజీ ఆర్టీసీ వైస్ చైర్మన్



నవతెలంగాణ-అలంపూర్

అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన ఐదవ శక్తిపీఠం జోగులాంబ దేవి, బాల బ్రహ్మేశ్వర ఇతర ప్రసిద్ధి చెందిన ఆలయాలు ఉన్న పట్టణానికి బస్సుల సంఖ్యను పెంచాలని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ టీజీ ఆర్టీసీ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ ను కోరారు. శనివారం హైదరాబాదులోని ఎంజీబీఎస్ లో టిజి ఆర్టిసి వైస్ చైర్మన్ వినోద్ కుమార్ ను అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ కలిశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ అలంపూర్ పట్టణం చారిత్రాత్మకంగా, అధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందిన ప్రాంతమని, ఇక్కడి ఆలయాలను దర్శించుకోవడానికి నిత్యం యాత్రికులు అధిక సంఖ్యలో వస్తుంటారని హైదరాబాదు నుండి నేరుగా అలంపూర్ కు బస్సులు నడపాలని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జిల్లా కేంద్రాలైన మహబూబ్ నగర్ తోపాటు వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ తదితర ప్రాంతాల నుండి టీజీ ఆర్టీసీ బస్సులు కేటాయించి నడపాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మీ పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వలన కూడా అలంపూర్ వచ్చె భక్తులు, ప్రయాణికుల సంఖ్య పెరిగినట్లు తెలిపారు. అలంపూర్ పట్టణం లేదా అలంపూర్ చౌరస్తా శాటిలైట్ బస్ స్టాండ్ ఏర్పాటు చెయాలని కోరారు. అలంపూర్ పట్టణంలోని పాత బస్టాండ్ స్థలం ఆక్రములకు గురవుతోందని, పాత బస్టాండ్ స్థలాన్ని ఆర్టీసీ వారు స్వాధీనం చేసుకోవాలని, లేదా ఆ స్థలాన్ని మున్సిపాలిటికి అప్పగిస్తే షాపింగ్ కాంప్లేక్స్ నిర్మించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి రవణ సమస్యలను పరిష్కరిస్తామని ఆర్టీసీ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ హామీ ఇచ్చినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు.

లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారికీ పూజ,అభిషేకం



నవతెలంగాణ-మల్దకల్

గద్వాల పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో శనివారం మున్సిపల్ చైర్మన్ దంపతులు శ్రీ బి.యస్.కళావతి కేశవ్ స్వామి అధ్వర్యంలోశ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి కోటి పుష్పభిషేకం మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, తాలుకా, పట్టణ, ఆయా మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సరితమ్మ నూతన సంవత్సర శుభాకాంక్షలు

మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.



నవతెలంగాణ-మల్దకల్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, మల్దకల్ మండల నాయకులు సిక్కిల మల్దకల్, ధోని ఆంజనేయులు, లక్ష్మణ్,తిమ్మప్ప, నాగన్న తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి

-జిల్లా స్పెషల్ ఆఫీసర్ పిడి సంగప్ప

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలని జిల్లా స్పెషల్ ఆఫీసర్ పిడి సంగప్ప అధికారులకు సూచించారు. శనివారం ఆయన ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో భాగంగా సాతాపూర్ మరియు కొత్తపేట గ్రామాలలో జిల్లా ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ పిడి సంగప్ప, గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ, సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివరాజేశ్వరరావు లు ఇంటింటికి తిరుగుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారిని యాప్ లో డౌన్లోడ్ చేయడం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ లు కుందేళ్ళ పద్మ పరశు రాముడు.కోళ్ళ సత్యనారాయణ, మాజీ ఎంపిటిసిలు నారాయణరావు .వడ్డే వెంకటయ్య పెద్దకొత్తపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాలరావు .యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్.కుందేళ్ళ నగేష్.సాయి గౌడ్.ఎస్ ఆంజనేయులు.ఎస్ రాములు వార్డ్ మెంబర్స్ శ్రీశైలం.శ్రీను. చిన్నమంతయ్య. వెంకటయ్య. మల్లయ్య. రాముడు.మరియు సౌట విష్ణు .గంగయ్య.సింగారం మల్లేష్.శ్రీను ఇమ్రాన్ .గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన కానుగుల కుమార్ కుటుంబాన్ని వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ శనివారం పరామర్శించారు. కుమార్ తండ్రితో పాటు సోదరుడు రవిని పరామర్శించి ఓదార్చారు. కుమార్ మృతదేహానికి కులమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబానికి రూ 5వేల ఆర్థిక సహాయం అందజేశారు.

మాజీ సర్పంచ్ శ్రీను నాయకుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని మర్రి గుంత తండా మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శనివారం శ్రీను నాయక్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నాడు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకొని సరైన చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భాస్కర్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ డైరెక్టర్ శేఖర్ , మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, బాల్ జంగయ్య, నాగయ్య, జంగిలి యాదగిరి, కొండల్ యాదవ్, పూలే అశోక్ తదితరులున్నారు.

బాధితురాలికి ఆర్థికసహాయం

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలోని దేవుని తిరుమలపురం గ్రామంలోని గత వారం రోజులు కిందట గ్రామానికి చెందిన అనుకలి పద్మ అనే మహిళకు చెందిన 18 గొర్రె పిల్లలను గ్రామ ఊరు కుక్కలు చంపడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక మాజీసర్పంచ్ వన్నోజ్ సత్యం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ దృష్టికి ఆయన వెంటనే స్పందించి బాధిత మహిళను పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయమని స్థానిక మాజీ సర్పంచ్ సత్యం కు తెలుపగా శనివారం బాధితురాలు పద్మకు 10,000 రూపాయలను శనివారం ఆయన అందజేశారు. స్థానిక సర్పంచ్ వన్నోజ్ సత్యం మాట్లాడుతూ నష్టపోయిన అనుకలి పద్మకు ప్రభుత్వ పరంగా మరియు డిపార్ట్మెంట్ పరంగా ఆదుకుంటామని ఎలాంటి అధైర్య పడుద్దని ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వడ్డేమోని శ్రీనివాసులు వార్డు మెంబర్లు బొల్లె విష్ణు గ్రామ పార్టీ అధ్యక్షులు మిద్దె చంద్రయ్య బొల్లె నాగరాజు కేశంపేట దేవేందర్ బొల్లె పెద్దబాబు బొల్లె రమేష్ బొల్లె శ్రీనివాసులు పోగుల లక్ష్మయ్య పోగుల మల్లేష్ మిద్దె అగ్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాని జైపాల్ యాదవ్ పరామర్శ..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్రానికి చెందిన బస్సమోని శ్రీనివాసులు కుటుంబాన్ని, వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన కానుగుల కుమార్ కుటుంబాన్ని , మండల పరిధిలోని కేస్లీ తండా చెందిన మెగావత్ నర్సింగ్ నాయక్ కుటుంబాన్ని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శనివారం పరామర్శించి ఓదార్చారు. భస్సమోని శ్రీనివాసులు , కానుగుల కుమార్ మృతదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుమార్ కుటుంబానికి, నర్సింగ్ కుటుంబానికి రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమితి మాజీ అధ్యక్షులు భాస్కర్ రావు ,సింగిల్ విండో డైరెక్టర్ మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బాల లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్ , యూత్ వింగ్ అధ్యక్షులు జంగిలి యాదగిరి, పోలే అశోక్, కొండల్ యాదవ్, నాగయ్య, శంకర్, కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తండావాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సన్మానం..

నవతెలంగాణ వెల్దండ

దిశా కమిటీ జిల్లా సభ్యులుగా ఎన్నికైన మోతిలాల్ ను వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆయిల్ శివరాజ్ గౌడ్, కొమ్మ గోని రమేష్ గౌడ్ లు శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రయ్య, హమీద్, పాండు నాయక్ ,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వయంభూ లక్ష్మి వేంకటేశ్వర (మల్దకల్ తిమ్మప్ప) స్వామి వారిని దర్శించుకున్న కురువ పల్లయ్య



నవతెలంగాణ-మల్దకల్

మండల కేంద్రంలోని ఆది శిలక్షేత్రంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర మల్దకల్ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలకు ఈ ప్రాంత ప్రజలే కాకుండ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ అని జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. వెంకటేశ్వర స్వామి దయతో ఈ ప్రాంత ప్రజలు మంచి పంటలు పండించి ఆయురారోగ్యాలతో, సుఖ సంపదలతో ఉండాలని ఆభగవంతుణ్ణి కోరుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ వ్యవస్థాపక వంశీయులు పి.ప్రహ్లాదరావు శేష వస్త్రంతో కురువ పల్లయ్య ని సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. దర్శన ంలో బీఆర్ఎస్వి మండల ప్రెసిడెంట్ మత్తాలి, టౌన్ ప్రెసిడెంట్ మాల వీరేష్, రాజు ఉన్నారు.

అనారోగ్యంతో గంగాధర్ మృతి



నవతెలంగాణ- ఇటిక్యాల

జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం కొండపేటక గ్రామానికి చెందిన తెలుగు నర్సింహులు కొడుకు గంగాధర్ శనివారం అనారోగ్యంతో మరణించారు విషయం తెలిసిన వెంటనే ఇంటికి వెళ్లి భౌతికకాయాన్ని పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి అలంపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎరవల్లి సర్పంచ్ జోగుల రవి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండపేట నరసింహులు,అంజి వెంకటన్న రాజు ఉన్నారు.

శ్రీకృష్ణ స్వామి దేవస్థానంలో అన్నదానం

నవతెలంగాణ-మల్దకల్

మండలం సద్దనోని పల్లి స్వయంభు శ్రీక్రిష్ణ స్వామి దేవస్థానందు శనివారం సందర్భంగా దేవాలయ సన్నిధానంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అవుతారని ఈవో పురేందర్ అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగ కుండా దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్ని దానాల కన్నా అన్న దానం మిన్న అని భావించి భక్తుల సహకారంతో ప్రతి శనివారం, అమావాస్య రోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించారు. అన్నదాత జయరాములు తండ్రి శివ రాములు సద్దలోనిపల్లి గ్రామ నివాసి. స్వామివారికి ఇచ్చిన ముక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీకృష్ణ స్వామి పూజ అర్చకులు పూజారి కృష్ణయ్య పూజారి పాండురంగ స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

